RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 03 సంచిక - 150 పేజీలు - 08 సోమవారం 27 ఏప్రిల్ 2026

## తొలి పలుకు

అతి తక్కువ కాలంలో అన్ని వర్గాల్లో విశేష ఆదరణ పొందుతున్న తొలి అక్షరం దినపత్రిక నిష్పక్షపాత విశ్వసనీత సమాచారంతో డిజిటల్ రంగంలో అగ్రస్థానంలోకి అడుగుపెడుతున్న తరుణంలో పాఠక మహాశయుల ఆదరాభిమానం మన్నల్ని పొందుతూ దూసుకుపోతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రిక సూర్యోదయంతో పాటే పాఠకుల ముందుకు వస్తూ రాష్ట్రస్థాయిలో దేశస్థాయిలో ప్రపంచ స్థాయిలోని సమాజంలోని అన్ని రంగాల్లోని సంబంధిత అంశాలపై సమాచార వ్యాప్తిలో ముందుంటుంది. ఎప్పటికప్పుడు సమాచారాన్ని ముందు ఉంచడంలో తొలి అక్షరం దినపత్రిక అనేక మంది పాఠకుల ఆధార అభిమానాలు పొందుతుండడం విశేషంగా భావిస్తూ.. ఇదేవిధంగా పాఠకులు ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని ఆశిస్తూ....

- పి.సైదులు ఎడిటర్ తొలి అక్షరం దినపత్రిక

# మండలస్థాయికి 'ప్రజావాణి'

● న్యూ డివిజన్ స్థాయిలో ప్రజావాణి ● రెండో దశలో మండలాలకు విస్తరించండి ● సమస్యలను పరిష్కరించేందుకు అధికారులకు పూర్తి అధికారాలు ● ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫామ్ ● అన్ని స్థాయిల్లో నిత్యం పర్యవేక్షించాలి : 'సీఎం ప్రజావాణి' సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం





**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 26:** కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు (08.12.2023) మహాత్మ జ్యోతిభాపూలే ప్రజాభవన్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించిన ప్రతి మంగళవారం 'సీఎం ప్రజావాణి' కార్యక్రమం అద్భుతంగా కొనసాగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. అన్ని విభాగాలకు చెందిన అధికారులు అక్కడికక్కడే ప్రజలు ఇచ్చే అర్జీలను, దరఖాస్తులను స్వీకరించి వేగవంతంగా వాటిని పరిష్కరించే చర్యలు చేపడుతున్నారని అన్నారు. ప్రస్తుతం కలెక్టర్ల అధ్వర్యంలో జిల్లాలో ప్రతివారం ప్రజావాణి నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన సీఎం ప్రజావాణి కార్యక్రమంపై సీఎం సమీక్షించారు. సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంవో అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రజావాణి కార్యక్రమాన్ని వెంటనే రెవెన్యూ డివిజన్‌స్థాయిలో నిర్వహించాలని ఆదేశించారు. ఆ తర్వాత మండల స్థాయిలో నిర్వహించాలని కోరారు. రాష్ట్రంలో ప్రజల అర్జీలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. ప్రజావాణి సేవలను క్షేత్రస్థాయికి విస్తరించాలన్నారు. ప్రజావాణిలో

మిగతా2లో...

# 'నో స్టాక్' బోర్డులు కనిపించొద్దు!

● నేటిలోగా పెట్రోల్, డీజిల్ సరఫరా పెంచాలి
● ఎక్కడా బ్లాక్‌లో అమ్మకాలు జరగకూడదు
● ముఖ్యంగా రైతులకు ఇబ్బందులు రానీయొద్దు: సీఎం
● సమస్య పరిష్కారానికి టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్
● ఉన్నట్టుండి 'క్రెడిట్' విధానం మార్చేస్తే ఎలా?
● ఆయిల్ కంపెనీల తీరుపై ముఖ్యమంత్రి అసహనం
● రాష్ట్రంలో 421 బంకులే మూతపడ్డాయి: అధికారులు



**తొలి అక్షరం/అమరావతి, ఏప్రిల్ 26:** రాష్ట్రంలో పెట్రోలు, డీజిల్ కష్టాలపై సీఎం చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగారు. ఆదివారం ఉదయం ముంబై నుంచి ఒకసారి, రాష్ట్రానికి చేరుకున్న తర్వాత తన క్యాంపు కార్యాలయం నుంచి మరోసారి సీఎస్ సాయి ప్రసాద్, ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్‌లో వరుస సమీక్షలు నిర్వహించారు. డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా ఉండేలా చూడాలని.. ఇంధన సంక్షోభం తొలగిపోయి సాధారణ పరిస్థితులు నెలకొనేలా తక్షణ చర్యలు తీసుకోవాలని, సోమవారం నాటికి ఎక్కడా పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు కనిపించకూడదని స్పష్టం చేశారు. ముఖ్యంగా వరి కోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దన్నారు. ఎక్కడా బ్లాక్‌లో పెట్రోలు, డీజిల్ అమ్మకాలు జరగడానికి వీల్లేదని చెప్పారు. రిటైలర్లకు క్రెడిట్ విషయంలో ఉన్నట్టుండి పాలసీ మార్చడం ఏంటని ఆయిల్ కంపెనీల ప్రతినిధులను నిలదీశారు. ప్రజలను, ప్రభుత్వాన్ని ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని చూస్తే అనుమతులపై

మిగతా2లో...

## గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం.. ఉత్తర్వులు జారీ





**తొలి అక్షరం/హైదరాబాద్,ఏప్రిల్ 26:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, కోదండరామ్ రెడ్డిని నియమిస్తూ ఆదివారం అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. తెలంగాణ లెజిస్లేచర్ కౌన్సిల్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయగా గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి సుదర్శన్‌రెడ్డి ఈ నియామకాలను ఆమోదించినట్టు ఉత్తర్వులలో పేర్కొన్నారు. మే 27, 2023 వ తేదిన గవర్నర్ కోటా ఎమ్మెల్సీలు డి రాజేశ్వర్‌రావు, ఫారుఖ్ హుస్సైన్ ల పదవీకాలం ముగియడంతో వారి స్థానంలో వీరిద్దరి నియమించినట్టు ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ అరాచకం : రాహుల్ గాంధీ

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** పశ్చిమ బెంగాల్ లో తృణమూల్ కాంగ్రెస్ గూండాలు ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దేబ్దీప్ ఛటర్జీని దారుణంగా హతమర్చారు. ఈ హత్యా ఘటనను కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆదివారం త్రీవంగా ఖండించారు. ఈ సందర్భంగా భారతదేశ అహింసా సంప్రదాయాన్ని మలినం చేసే ఈ రాజకీయాలకు తమ పార్టీ తలొగ్గదని ఆయన అన్నారు. దేబ్దీప్ మరణంతో త్రీవ దు:ఖంలో ఉన్న ఆయన కుటుంబ సభ్యులకు రాహుల్ తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ మేరకు ఆయన సామాజిక మాధ్యమం ఎక్స్ లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా రాహుల్ 'నేడు పశ్చిమ బెంగాల్ లో ఉన్నది ప్రజాస్వామ్యం కాదు. ఇప్పటికీ టిఎంసి భయోత్పాత పాలన కొనసాగుతోంది. ఓట్లు వేసిన తర్వాత బెదిరించడం, దాడి చేయడం, ప్రతిపక్షాల గొంతును నొక్కేయడం ఇదే టిఎంసికి ప్రధాన లక్షణంగా మారింది అని రాహుల్ ఎక్స్ పోస్టులో త్రీవంగా ఆరోపించారు.'మేము కూడా మా కార్మికులను కోల్పోయాము, అయినప్పటికీ మేము ఎల్లప్పుడూ అహింసా



మార్గాన్ని, రాజ్యాంగాన్నే ఎంచుకున్నాము. ఇదే మా వారసత్వం, ఇదే మా సంకల్పం. దోషులందరినీ తక్షణమే అరెస్టు చేయాలి- అని రాహుల్ ఎక్స్ పోస్టులో టిఎంసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దేబ్దీప్ కుటుంబానికి పూర్తి భద్రత, నష్టపరిమారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. భారతదేశ అహింసా సంప్రదాయాన్ని మలినం చేసే ఇలాంటి రాజకీయాలకు మేము తలవంచబోము. న్యాయం జరుగుతుంది అని రాహుల్ అన్నారు.



## కవిత పార్టీ ఏర్పాటుతో బీఆర్ఎస్ నేతల్లో వణుకు

టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఎక్స్‌లో ఆసక్తికరపోస్టు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 26:** తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) పార్టీ ఏర్పాటు పేరిట కవిత ఇచ్చిన మాస్టర్ స్ట్రోక్‌తో బీఆర్ఎస్ నాయకుల వెన్నులో వణుకు పుట్టించిందని ఆ పార్టీ నాయకులు విమర్శించారు.

మిగతా2లో...

# స్వీయ గుర్తింపు కోసమే కేసీఆర్‌పై విమర్శలు

రాష్ట్ర ప్రజలు సీఎం పేరెత్తడానికే ఇష్టపడట్లదు

తెలంగాణపై కుట్రలు ప్రారంభమయ్యాయి : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 26:** రాష్ట్రంలో ముఖ్యమంత్రితో సహా కొంత మంది వ్యక్తులు తమకు సరైన గుర్తింపు రావడం లేదని కేసీఆర్‌పై విమర్శలు చేస్తూ కాలం వెల్లబుచ్చుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. సీఎం అయిన తర్వాత కూడా యాక్టర్లు, యాంకర్ల నుంచి తెలంగాణ ప్రజల వరకు తన పేరెత్తడానికి ఇష్టపడటం లేదన్న ఆక్రోషంతోనే ప్రతిరోజు మాజీ సీఎంపై అడ్డగోలు మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నేత

మిగతా2లో...



## ఎస్ఐఆర్ వల్ల నకిలీ ఓట్లను తొలగించవచ్చు: కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 26:** ప్రజాస్వామ్య దేశంలో జనాభా లెక్కల సేకరణ గొప్ప కార్యక్రమం అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. జనగణనలో భాగంగా ఆయన ఆదివారం స్వీయ ధృవీకరణ చేసుకున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. జనగణనలో తొలిసారి కులగణన జరుగుతోందని పేర్కొన్నారు. వివరాలు చెప్తే సంక్షేమ పథకాలు తొలగిస్తారనే భయం

మిగతా2లో...

## త్వరలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు: మంత్రి పొన్నం

- పల్లె పల్లెకు ఆర్టీసీ బస్సులు..
- ప్రతి నియోజకవర్గానికి 1000 ఉచిత కుట్టు మిషన్లు
- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



2లో

# మండలస్థాయికి 'ప్రజావాణి'

(మొదటి పేజీ తరువాయి)

వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి అన్ని స్థాయిల్లో అధికారులకు పూర్తి అధికారాలను ఇవ్వాలని ఆదేశించారు. ప్రజలు ఇచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేయాలని సూచించారు. సంబంధిత విభాగాలకు పంపించి, వాటి పురోగతిని అర్జీదారునికి తెలియజేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. **ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువు** ఫిర్యాదుల పరిష్కారానికి నిర్ణీత గడువులు ఉండాలన్నారు. ఆలస్యం జరగకూడదని సూచించారు. ఫిర్యాదుల నమోదు, ట్రాకింగ్, పరిష్కారానికి ఏకీకృత డిజిటల్ ప్లాట్‌ఫాం అభివృద్ధి చేయాలని ఆదేశించారు. జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో రియల్ టైమ్ మానిటరింగ్ ఉండాలని ఆయన సూచించారు. దూర ప్రాంతాల నుంచి ప్రజలు హైదరాబాద్‌కు, జిల్లా కేంద్రానికి వచ్చే బదులు ప్రజావాణి సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సీఎం అన్నారు. ప్రతి స్థాయిలో ప్రజావాణి కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. ప్రతి జిల్లాలోనూ, ప్రతి శాఖలో ప్రత్యేక ప్రజావాణి విభాగాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. **అవసరమైతే అప్పీల్ వ్యవస్థ** ఒకస్థాయిలో సమస్య పరిష్కారం కాకపోతే, పై స్థాయి అధికారికి అర్జీ అందేలా, ఆటో ఎస్కలేషన్ వ్యవస్థను అమలు చేయాలని సీఎం సూచించారు. అవసరమైతే అప్పీల్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని సూచించారు. ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్ ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. డ్యాష్‌బోర్డ్ ద్వారా పరిష్కార పురోగతిని తెలుసుకునేలా వీలుండాలన్నారు. ఎక్కడైనా ఆలస్యం జరిగితే, సంబంధిత అధికారులను బాధ్యులను చేయాలని చెప్పారు. ప్రజావాణి సేవలను వికేంద్రీకరించటంతో జిల్లా, రాష్ట్ర స్థాయిలో పెండింగ్ అర్జీల సంఖ్య తగ్గుతోందన్నారు. కింది స్థాయిలోనే కొన్ని పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. ప్రజలకు నమ్మకంగా ఉండేలా ప్రజావాణి సేవలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# 'నో స్టాక్' బోర్డులు కనిపించొద్దు!

(మొదటి పేజీ తరువాయి)

పునరాలోచన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. రాష్ట్రంలో మళ్లీ సాధారణ పరిస్థితి నెలకొనే వరకు రెవెన్యూ, పోలీసు, లీగల్ మెట్రాలజీ విభాగాలతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్, కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేయా లని కలెక్టర్లను ఆదేశించారు. **పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోండి** ముందుగా 'బెస్ట్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్' అవార్డు అందుకొనేందుకు శనివారం ముంబై వెళ్లిన ఆయన.. తిరిగి ఏపీకి బయల్దేరే ముందు ఆదివారం ఉదయం అక్కడి నుంచే సీఎస్, ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇంధన సమస్యపై సాయంత్రంలోగా తనకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 4,510 పెట్రోలు బంకులు (అవుట్ లెట్లు) ఉండగా... వాటిల్లో పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా 421 బంకులు మూతపడ్డాయని ఈ సందర్భంగా అధికారులు వివరించారు. ఇంధన సరఫరా గతంలో కంటే పెరిగినా.. వాహనదారుల ప్యానిక్ కొనుగోళ్ల కారణంగా అకస్మాత్తుగా డిమాండ్ పెరిగిందన్నారు. ఆయిల్ సంస్థలు శనివారం 10,345 కిలో లీటర్ల పెట్రోల్, 14,156 కిలో లీటర్ల డీజిల్‌ను సరఫరా చేసినట్లు చెప్పారు. ఇంధన కొరత ఉందన్న భయాందోళనలతో వాహనదారులు పెట్రోలు బంకుల దగ్గర బారులు తీరుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆక్వా రైతులు డ్రమ్ముల్లో కొనుగోళ్లు జరుపుతారని, వారికి పెట్రోలు, డీజిలు విక్రయించే విషయంలో సమస్య తలెత్తుతోందని వివరించారు. **వాణిజ్య వినియోగదారుల కొనుగోళ్ల వల్లే..** తర్వాత రాష్ట్రానికి చేరుకున్న వెంటనే సీఎం తన క్యాంపు కార్యాలయం నుంచి మరోసారి ఉన్నతాధికారులు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రిటైల్ ఔట్‌లెట్ల దగ్గర వాణిజ్య వినియోగదారులు కొనుగోళ్లు జరపడం వల్లే సమస్య తలెత్తిందని అధికారులు వివరించారు. సాధారణ రోజులతో పోలిస్తే శనివారం ఒక్కసారిగా 34 శాతం డిమాండ్ పెరిగిందని చెప్పారు. ఆదివారం కూడా 22 శాతం అధికంగా డిమాండ్ ఉందని తెలిపారు. డీజిల్ అమ్మకాలు సాధారణ పరిస్థితులతో (రోజుకు 9,048 కిలోలీటర్ల అమ్మకాలు) పోలిస్తే.. శనివారం 16 శాతం డిమాండ్ (10,556 కిలో లీటర్లు) పెరిగిందని, ఆదివారం కూడా 3 శాతం అధికంగా ఉందని చెప్పారు. నయారా, రిలయెన్స్, జియో తదితర ప్రైవేట్ కంపెనీలు తమ బంకులకు ఇంధన సరఫరాను పూర్తిగా నిలిపివేయడం వల్ల సమస్య మరింత తీవ్రమైందని కలెక్టర్లు సీఎంకు చెప్పారు. గురువారమే సమస్యను గుర్తించామని అధికారులు చెప్పగా.. సీఎం మరింత సీరియస్ అయ్యారు. 3 రోజుల క్రితమే గుర్తించినప్పుడు పరిస్థితిని చక్కదిద్దేందుకు ఎందుకు చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నివేదికలివ్వడం కాదని, ఫలితాలు చూపించాలని చురకలంటించారు. **రైతులకు కూపన్ విధానాన్ని పరిశీలించండి** వ్యవసాయం, ఆక్వా రంగాలకు డీజిల్ అవసరాలు పెరిగాయని, ప్రస్తుత రబీ సీజన్‌లో వరికోత యంత్రాలకు డీజిల్ కొరత రానివ్వొద్దని ముఖ్యమంత్రి ఆదేశించారు. రైతులకు కూపన్ విధానాన్ని ప్రవేశపెట్టి, డీజిల్ సరఫరా చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. రాష్ట్రంలో ఒక్కసారిగా ఇంధన సమస్య తలెత్తడంపై విచారణ జరపాలని ఆదేశించారు. ప్రతి పెట్రోలు బంక్ దగ్గర రెవెన్యూ, పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని సూచించారు. **బ్లాక్ మార్కెటింగ్‌ను ఉపేక్షించొద్దు: మంత్రి నాదెండ్ల** మరోవైపు రాష్ట్రంలో ఇంధన కొరత లేదని, ఒక్కసారిగా పెరిగిన ప్యానిక్ కొనుగోళ్ల వల్లే ఇబ్బందులు వచ్చాయని పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఆదివారం ఆయన హైదరాబాద్ నుంచి సివిల్ సప్లయిస్ కమిషనర్ కన్నబాబు, అన్ని జిల్లాల జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వాహనదారులు, ప్రజల్లో నెలకొన్న భయాందోళనలు, అపోహలను తొలగించేలా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. జిల్లాల్లో రోజువారీగా అందుబాటులో ఉన్న డీజిల్, పెట్రోలు నిల్వల పరిస్థితిని జేసీలు, డీఎ?సవోలు మీడియా ద్వారా వెల్లడించాలని ఆదేశించారు. కొన్ని చోట్ల పెట్రోలు బంకుల నిర్వాహకులు కృత్రిమ కొరత సృష్టించి.. డీజిల్, పెట్రోలును బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడే వారిని ఉపేక్షించవద్దని, కఠినంగా వ్యవహరించాలని చెప్పారు. ప్రస్తుతం రబీ పంటల కోతలు, ఆక్వా పట్టుబడులు కొనసాగుతు న్నందున రైతులు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కాగా.. డీజిల్, పెట్రోల్ సమస్యకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఆరోపించారు. సీఎం చంద్రబాబు సమీక్షలకే పరిమితం కావడం సరికాదని ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

# స్వీయ గుర్తింపు కోసమే కేసీఆర్‌పై విమర్శలు

(మొదటి పేజీ తరువాయి)

పిల్లుట్ల రఘు, హుజూర్ నగర్ నియోజకవర్గానికి చెందిన ముఖ్య నాయకులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబి కండువా కప్పి కేటీఆర్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు దాటినా కనీసం ప్రస్తావించడం లేదన్నారు. జేమ్స్ బాండ్ల మాదిరి బాండ్ పేపర్లు రాసి అడ్డగోలుగా అబద్ధాలు చెప్పారన్నారు. నల్లగొండ జిల్లాలో ఉన్న ఫ్లోరోసిస్ సమస్యను 60 ఏండ్లల్లో కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు పట్టించుకోకుండా తరాలకు తరాలనే అంగవైకల్యానికి గురిచేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కేసీఆర్ ప్రారంభించి మిషన్ భగీరథతో ఫ్లోరోసిస్‌ను నల్లగొండనుంచి తరిమి కొట్టామన్నారు. జిల్లా రైతాంగం నీళ్ల కోసం వందల బోర్లు వేసి అష్టకష్టాలు పడే పరిస్థితి నుంచి పంట పొలాలకు సాగునీరు అందించేలా చేసిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. దేశానికే తలమానికంగా నిలబడే యాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానాన్ని చరిత్రలో నిలిచిపోయేలా రూ.1,800 కోట్లతో అత్యద్భుతమైన పుణ్యక్షేత్రంగా తయారు చేశామని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కరువు కాటకాలతో ఇబ్బంది పడ్డ నల్లగొండ లాంటి జిల్లా అత్యధిక వరి ధాన్యం పండించే స్థాయికి వెళ్లిందంటే బీఆర్ఎస్ పరిపాలన ఫలితమేనన్నారు. అప్పు చేసిందు అని చెప్పే కాంగ్రెస్ నేతలు రెండేండ్లలో రేవంత్ రెడ్డి రూ.3.7 లక్షల కోట్ల అప్పు తీసుకువచ్చి ఇప్పటిదాకా ఒక్క ఇటుక కూడా పేర్చలేదని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టులకు, కమిషన్లకే ఖర్చు పెట్టారని మండిపడ్డారు. 2023 సాధారణ ఎన్నికలతో పోల్చితే పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలం పెరిగిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో వచ్చిన స్కైరూట్ కంపెనీకి రిబ్బన్ కట్ చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఒక్కొక్కరు కమల్ హాసన్ ను మించిన నటులున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ పైన మళ్ళీ కుట్రలు ప్రారంభమయ్యాయనీ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

# డబుల్ గేమ్

**శాంతి చర్చలంటూ అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకలు**

**లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా.. ఆగని ఇజ్రాయిల్ దాడులు**

**దిగ్బంధనాలు, బెదిరింపులతో చర్చలు అసాధ్యం : అమెరికాతో ఒప్పందంపై ఇరాన్ ప్రధాని కీలక వ్యాఖ్యలు**



**తొలి అక్షరం/టెహ్రాన్ ఏప్రిల్ 26:** అమెరికా, ఇజ్రాయిల్ డబుల్‌గేమ్ ఆడుతున్నా యనే చర్చ నడుస్తోంది. ఓ వైపు శాంతి చర్చలంటూ దౌత్యం నడుపుతూ.. మరోవైపు అరేబియా సముద్రంలో అమెరికా యుద్ధ నౌకల్ని మోహరింపజేస్తోంది. లెబనాన్‌లో కాల్పుల విరమణ ప్రకటించినా...ఇజ్రాయిల్ వైమానిక దాడులతో జనావాసాలపై విరుచుకుపడుతూనే ఉన్నది. ఇలాంటి పరిస్థితుల్లో అమెరికాతో శాంతిచర్చలపై అనిశ్చితి నెలకొన్నదని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ కీలక కామెంట్స్ చేశారు. అమెరికా విధిస్తున్న ఇరాన్ ఓడరేవుల దిగ్బంధనం, బెదిరింపుల నడుమ ఆ దేశంతో చర్చలు అసాధ్యమని తేల్చి చెప్పారు. శనివారం పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్‌తో పెజెష్కియాన్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన శాంతిచర్చలపై ఇరాన్ వైఖరిని స్పష్టం చేశారు. ఇరాన్ తన సార్వభౌమాధికారాన్ని వదులుకోదని, అలాగే ఒత్తిళ్లకు తలొగ్గి ఒప్పందాలు చేసుకోబోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ప్రస్తుత ఉద్రిక్తతలకు అమెరికానే కారణమని పెజెష్కియాన్ పేర్కొన్నారు. అమెరికా అనుసరిస్తున్న చర్యలే చర్చలకు ప్రధాన అడ్డంకి ఆయన పాక్ ప్రధానితో చెప్పినట్లు 'ప్రెస్ టీవీ' నివేదం చింది. ఏప్రిల్ 13 నుంచి ఇరాన్ ఓడరేవులను అమెరికా నౌకా దళం దిగ్బంధించిన విషయం తెలిసిందే. ఈ పరిణామం వల్ల ఇరాన్ ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఇలాంటి దిగ్బంధనాల నడుమ పరస్పర నమ్మకాన్ని పునరుద్ధరిం చడం అసాధ్యమని పేజెష్కియాన్ వెల్లడించారు. అందుకే ఇరు దేశాల మధ్య చర్చలు జరగాలంటే ముందుగా అమెరికా ఆంక్షల ను తొలగించి, చిత్తశుద్ధిని నిరూపించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.

## కవిత పార్టీ ఏర్పాటుతో బీఆర్ఎస్ నేతల్లో వణుకు

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎల్.రరీ?పసింగ్, నవీన్ ఆచారి, మంచాల వరలక్ష్మి మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ వదిలేసిన తెలంగాణ వాదాన్ని కవిత భుజానికి ఎత్తుకున్నారని, టీఆర్ఎసకు ఆమెనే నిజమైన హక్కుదారని అన్నారు. 2009లో మహబూబ్‌నగర్ ఎంపీగా కేసీఆర్ గెలిచేందుకు కవితనే కారణమన్న విషయాన్ని గులాబీ నేతలు గుర్తుంచుకోవాలన్నారు. బీఆర్ఎస్ ముమ్మాటికీ సోషల్ మీడియా పార్టీనే అని, ఇప్పుడే ఇంత ఆగమైతే ఆ పార్టీ నాయకుల పరిస్థితి ఇకపై ఎలా ఉంటుందో ముందు ముందు తెలుస్తుందని హెచ్చరించారు. రాష్ట్రం ఏర్పడ్డాక తెలంగాణ తల్లి విగ్రహాలు, ట్యాంక్ బండ్‌పై జాతిపిత జయశంకర్ సార్ విగ్రహం పెట్టేందుకు ఏం ఇబ్బంది వచ్చిందని బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు.

## ఎస్ఐఆర్ వల్ల నకిలీ ఓట్లను తొలగించవచ్చు: కిషన్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

వద్దన్నారు. అందరూ ధైర్యంతో వివరాలు ఇవ్వాలి అని కోరారు. "ఎన్నికల కమిషన్ చేపట్టిన ఎస్ఐ ఆర్‌ను అభినందించాలి. దీని వల్ల నకిలీ ఓట్లు తగ్గించొచ్చు. నకిలీ ఓట్ల తొలగింపుతో పోలింగ్ పర్సంటేజ్ పెరిగింది. హైదరాబాద్‌లో పోలింగ్ పర్సంటేజ్ 50 శాతం కూడా దాటడం లేదు. ఎస్ఐ ఆర్ పూర్తయితే ఇక్కడ కూడా పోలింగ్ పర్సంటేజ్ పెరుగుతుంది. తెలంగాణ పర్యటనకు రానున్న ప్రధాని మోడీ రైల్వే, జాతీయ రహదారి ప్రాజెక్టులను ప్రారంభిస్తారు" అని కిషన్ రెడ్డి తెలిపారు.

## త్వరలో మహిళలకు ఉచిత కుట్టు మిషన్లు: మంత్రి పొన్నం

**తొలి అక్షరం/ఉప్పునుంతల, ఏప్రిల్ 26:** డిండి కట్ట మైసమ్మ ఆలయం అభివృద్ధికి రూ. 10 కోట్ల నిధులతో సమగ్ర ప్రణాళిక అమలు చేస్తామని అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ తెలిపారు. ఉప్పునుంతల మండలంలోని ఆలయంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ వేడుకకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిటీ చైర్మన్ ఎడ్ల నరేష్ యాదవ్ ఆధ్వర్యంలో సభ్యులు ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆలయ ప్రాంగణాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తూ బోటింగ్, రిసార్ట్ వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. భక్తులకు మెరుగైన సదుపాయాలు కల్పించడమే లక్ష్యమని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలకు ఆర్టీసీ బస్సుల సేవలను విస్తరించనున్నట్లు, మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రతి నియోజకవర్గానికి వెయ్యి ఉచిత కుట్టు మిషన్లు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, భక్తులు భారీగా పాల్గొన్నారు.

# యుద్ధం పేరిట గ్యాస్ దందా...

- ఏజెన్సీలే బ్లాక్ మార్కెట్ చేస్తున్న వైనం బుకింగ్ ఆలస్యం పేరిట అధిక ధరకు అమ్మకం
- డొమెస్టిక్ సిలిండర్ల నుంచి కమర్షియల్ సిలిండర్లకు రీఫిల్లింగ్..నామ్‌కే వాస్తేగా విజిలెన్స్




**తొలి అక్షరం/హైదరాబాద్, ఏప్రిల్ 26:** అమెరికా ప్రోద్బలంతో ఎక్కడోనున్న ఇజ్రాయిల్... ఇరాన్‌పై యుద్ధం చేస్తే మనకేం టి అనుకునే వారి జేబులకు ఇప్పుడు చిల్లులు పడుతున్నాయి. ఆ ప్రభావం ఢిల్లీని దాటి హైదరాబాద్ గల్లీలపై పడుతోంది. ముఖ్యంగా ఇది 'వంటిట్లో కుంపట్లు' పెడుతోంది. కప్పు ఛారు తాగుదామన్నా.. ప్లేటు ఇడ్లీ తిందామ న్నా.. ఒకటికి రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. యుద్ధం పేరు చెప్పి గృహ (డొమెస్టిక్), వాణిజ్య (కమర్షియల్) సిలిండర్ల కృత్రిమ కొరత సృష్టించటం, వినియోగదారుల అవసరాలను ఆసరా చేసుకుని వాటి ధరలను ఇబ్బడిముబ్బడిగా పెంచి దందా నడుపుతున్నా రు. తెలంగాణ వ్యాప్తంగా ఈ దందా నడుస్తున్నా...పౌర సరఫరాలశాల విజిలెన్స్ విభాగం పట్టీపట్టనట్టు వ్యవహరిస్తుండటం గమనార్హం. విభాగపు అధికారులు... ఐదారు వేల అక్రమ సిలిండర్లను సీజ్ చేశాం, దందా రాయుళ్లపై కేసులు నమోదు చేశామంటూ చెబుతున్నప్పటికీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. రాష్ట్రంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్ల యాజమానులు మాత్రం ఇప్పటికీ సిలిండర్లను బ్లాక్‌లోనే కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇంతకు ముందు డెలివరి బారులు తమ దగ్గరికి వచ్చి సిలిండర్లను దించిపోయేవారని, కానీ ఇప్పుడు బ్లాక్‌లో అధిక మొత్తంలో 'సమర్పిస్తేనే' డెలివరీ చేయిస్తామంటూ ఏజేన్సీలే బెదిరిస్తున్నాయని పలు టిఫిన్ సెంటర్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమర్షియల్ సిలిండర్ ధర ఇప్పుడు అసలు ధర కంటే రెండింతలు పెరిగి పోయిందని, ఇది తమకు భరించలేని భారంగా మారిందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. **కమర్షియల్ రూ.5 వేలు.. డొమెస్టిక్ రూ.3,500** ఈ దందా వల్ల రూ.2,105 ఉన్న కమర్షియల్ సిలిండర్‌ను బ్లాక్‌లో ఏకంగా రూ.5 వేలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. రూ.950గా ఉన్న డొమిస్టిక్ సిలిండర్ ధరను దళారులు రూ.2 వేల నుంచి రూ.3,500 పెంచి అమ్ముకుంటున్నారు. దీంతో వినియోగదారులపై తీవ్ర భారాలు పడుతున్నాయి. అయినా అదికారుల్లో మాత్రం చలనం లేదు. డిస్ట్రిబ్యూటర్లు, సిబ్బంది, దళారులు, అధికార యంత్రాంగం కుమ్మక్కై నిబంధనలకు విరుద్ధంగా ఈ దందాను నడుపుతున్నారని సమాచారం. అధికారుల అండదండలు బలంగా ఉండటం వల్లే దళారులు రెచ్చిపోతున్నారని తెలిసింది. మరోవైపు కమర్షియల్ సిలిండర్ కావాల్సిన వినియోగదారులు... డిస్ట్రిబ్యూటర్‌కు లేదంటే ఏజెన్సీకి ఫోన్ చేస్తే సరఫరా చేస్తారు. డొమెస్టిట్ సిలిండర్‌ను మాత్రం ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇది సాధారణంగా జరిగే ప్రక్రియ. కానీ ఇప్పుడు ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో లేదా ఫోన్‌లో ఎలా బుక్ చేసినా ధరాభారం మాత్రం తప్పటం లేదు. **రీఫిల్లింగ్ దందా...** గ్యాస్ సిలిండర్ ధరలను భరించలేక హైదరాబాద్‌తోపాటు రాష్ట్రంలోని కొన్ని వందల హోటళ్లు, టిఫిన్ సెంటర్స్, రెస్టారెంట్లను నెలక్రితమే మూసేశారు. అందులో ఇప్పటికీ చాలా వాటిని తెరవలేదు. యుద్ధ తీవ్రత తగ్గి.. పరిస్థితులు సాధారణ స్థితికి చేరుకుంటున్నప్పటికీ గ్యాస్ దందా మాత్రం అలాగే కొనసాగుతోంది. గ్యాస్ అక్రమ నిల్వలను అరికట్టాల్సిన అధికార యాంత్రాంగం దళారులకే వత్తాసు పలుకుతోంది. దీనికితోడు డొమెస్టిక్ సిలిండర్ల నుంచి గ్యాస్‌ను కమర్షియల్ సిలిండర్లకు రీఫిల్లింగ్ చేసి, ఆ మేరకు ధర పెంచి దండుకుంటున్న ఘటనలు అనేకం వెలుగు చూశాయి. ఇదే సమయంలో బుకింగ్ కావడం లేదంటూ ప్రచారం చేయటం, బుకింగ్ అయినప్పటికీ స్టాక్ లేదని చెప్పడం, కృత్రిమ కొరత సృష్టించి ఎక్కువ ధరకు అమ్ముకోవటం తదితర పద్ధతుల్లో వినియోగదారుల నుంచి దందారాయుళ్లు భారీగా దండుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, పౌర సరఫరాలశాఖ దీనికి అడ్డుకట్ట వేస్తుందా? లేదా? అనేది చూడాలి.

## కట్టంగూర్ కాటం గౌడ్ మృతి చాలా బాధాకరం

● నాతి పరశురాములు గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు




తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 26:కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమ్మనబోలు గ్రామ వాస్తవ్యులు గౌడ సామాజిక ముద్దుబిడ్డ కట్టంగూర్ కాటశీ గౌడ్ మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నాతి పరశు రాములు గౌడ్ వారి కుటుంబ సభ్యులను పర్యామర్శించి కాటశీ గౌడ్ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అమ్మనబోలు గ్రామంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అతని సేవలను గుర్తుకు చేసినారు అనంతరంవారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపినారు. ఈ కార్యక్రమంలో నార్కట్పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇస్మాయిల్ కాటేపల్లి మల్లయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నవతెలంగాణ రిపోర్టర్ కుటుంబాని పరామర్శించిన సింగిల్ విండో మాజీ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి...



తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 26: నవతెలంగాణ సీనియర్ రిపోర్టర్ పాక జహంగీర్ తండ్రి కొమరయ్య ఈనెల 22 న అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని భువనగిరి సింగిల్ విండో మాజీ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు ఎడ్ల సత్తిరెడ్డి ఆదివారం పరామర్శించారు.వారి కుటుంబానికి ప్రగాఢ సాను భూతిని తెలిపారు. సానుభూతి తెలిపిన వారిలో అనాజిపురం మాజీ ఎంపీటీసీ, సిపిఎం నాయకులు గునుగుంట్ల కల్పనా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యాదవ్, కాంగ్రెస్ నాయకులు సిరికొండ అశోక్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షానూర్, కుటుంబ సభ్యులు పాక మల్లేష్, వల్లాల లింగయ్య, బంధువులు పాల్గొన్నారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య




తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 26: రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నన్నూరి రవీందర్ రెడ్డి కుమారుల నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు సర్పంచులు ఈడం రాధా శ్రీనివాస్ గర్దాస్ విక్రమ్ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి జిల్లా నాయకులు ఎస్.కె చాంద్ గ్రామ కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి ఎడ్ల కృష్ణారెడ్డి పాశం సతీష్ రెడ్డి బొలుగుల కృష్ణ బొడ్డుపల్లి రాజు వర్కల రమేష్ కొమ్ము రాము తదితరులు పాల్గొనడం జరిగింది

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన గొలుసుల సత్తయ్య యాదవ్

తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 26:రామన్నపేట మండలం కుంకుడు పాములగ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటైన ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా సర్పంచ్ గొలుసుల సత్తయ్య మాట్లాడుతూ తూకం సరిగా వేయాలని హమాలీల లారీల రైస్ మిల్లు వద్ద సమస్యలు రాకుండా అలాగే రైతులకు డబ్బులు త్వరగా పడేవిధంగా పేపర్ వర్క్ ట్యాబ్ వర్క్ త్వరగా చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కన్నెబోయిన శంకర్ రైతులు యాస మల్లారెడ్డి నల్ల శ్రీనివాస్ రెడ్డి సంఘ బంధం సభ్యులు హమాలీలు పాల్గొన్నారు




## ఎమ్మెల్సీ .కోదండరాంకి శుభాకాంక్షలు తెలిపిన టీజేఎస్ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్ . అశోక్



తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 26: తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసి. తెలంగాణ రాష్ట్రం సాధించటంలో కీలక భూమిక పోషించి అహర్నిశలు తెలంగాణ కోసం నిరంతరం పనిచేస్తున్న తెలంగాణ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ఎం కోదండరాం ను రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర క్యాబినెట్ ఎమ్మెల్సీగా ఎన్నిక చేసి ఆమోదం చేసి గవర్నర్కు పంపగా నిన్న గవర్నర్ ఆమోదంతో శాసనమండలికి మరోసారి ఎమ్మెల్సీగా అవకాశం కల్పించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ శాసనమండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం కి ఆర్థిక శుభాకాంక్షలు తెలియజేసి అనంతరం అనేక విషయాలు చర్చించడం జరిగింది అంచలంచలుగా సమస్యలను పరిష్కారం చేస్తానని ప్రొఫెసర్ కోదండరాం హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయాల విద్యార్థి సంఘ నాయకులు రామన్నపేట మండల అధ్యక్షులు గడ్డం యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన దైవ రవీందర్



తొలి అక్షరం/రామన్నపేట ఏప్రిల్ 26: నార్కట్పల్లి వివేరా హోటల్లో రోడ్డు భవనాలు సినిమాటోగ్రఫీలిశాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వివాహ వార్షికోత్సవ సందర్భంగా వారికి వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లిప్రధాన కార్యదర్శిఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గార్లపాటి రవీందర్ రెడ్డి మాజీ డిసిఎంఎస్సి చైర్మన్ బోళ్ల వెంకటరెడ్డి నార్కట్పల్లి మండల పార్టీ అధ్యక్షులు బత్తుల ఉషయ్య ఎల్లారెడ్డిగూడెం మాజీ ఉపసర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి చెరువుగట్టు సర్పంచ్ నేతకాని కృష్ణ సర్పంచ్ చింత శరత్ స్వామి బోయపల్లి వెంకన్న రుద్రారపు శ్రీను తదితరులు పాల్గొన్నారు

## వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా మెడికల్ క్యాంప్

● పాల్గొన్న ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బి.సంధ్యారాణి




తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి: వాసవి క్లబ్ ఎక్సైజ్ కాలనీ,వాసవి క్లబ్ లక్ష్మీ గణపతి వారి ఆధ్వర్యం లో లుమినిస్ హాస్పిటల్ సౌజన్యం తో 59 వ డివిజన్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని స్థానిక కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి,వాసవి క్లబ్ గవర్నర్ మంచాల విజయ్ కుమార్ హాజరై ప్రారంభించారు.ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ బి.సంధ్యారాణి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రోగులకు పరీక్షలు నిర్వహించి,తగు సూచనలు చేశారు.అనంతరం సంధ్యారాణి మాట్లాడుతూ లుమినిస్ హాస్పిటల్ ఆధ్వర్యంలో స్త్రీల సమస్యలకు సంబంధించిన వ్యాధులకు,షుగర్,బీపీ,అదేవిధంగా పిల్లలు లేని వారికి ఇన్ ఫెర్టిలిటీ టెస్ట్,గర్భాశయ క్యాన్సర్ నివారణ చర్యల గురించి వివరించారు.ఈ వైద్య శిబిరంలో సుమారు 800 మందికి వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు,హాస్పిటల్ వైద్య సిబ్బంది,సురేందర్ రెడ్డి,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నర్సింహులపేట ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన బానోత్ వెంకన్న

అక్రమాలకు పాల్పడితే ఉక్కు పాదంతప్పదు...: ఎస్సై వెంకన్న హెచ్చరిక



తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 26: నర్సింహులపేట మండల నూతన ఎస్సైగా బానోత్ వెంకన్న ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎస్ఐగా విధులు నిర్వహించిన మాలోత్ సురేష్ జిల్లా కార్యాలయానికి బదిలీ అయ్యారు. నూతనంగా ఎస్సై గా బాధ్యతలు స్వీకరించిన బానోత్ వెంకన్న మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పర్యవేక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. అసాంఘిక కార్యక్రమాలు అక్రమ ఇసుక,గంజాయి,నల్ల బెల్లం తదితర వాటిపై దృష్టి సారిస్తామన్నారు . పోలీస్ సిబ్బంది నూతన ఎస్సై కి శుభాకాంక్షలు తెలిపారు.

## దంతాలపల్లి ఎస్సైగా రవికుమార్ బాధ్యతల స్వీకరణ




తొలి అక్షరం/దంతాలపల్లి ఏప్రిల్ 26: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండల ఎస్సైగా రవికుమార్ ఆదివారం బాధ్యతల స్వీకరించారు ఎస్పీ జారీ చేసిన ఉత్తర్వులు మేరకు గంగారం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న ఆయన ఇక్కడికి బదిలీపై వచ్చారు బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

## సర్పంచ్ బందెయ్యపై దాడి ప్రజాస్వామ్యంపై జరిగిన దాడి

● ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్

● నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి

● సర్పంచ్‌ల సంఘము అధ్యక్షులు ర్యాకలి శ్రీనివాస్



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 26: చౌదరిగుడ మండలం ఎల్కగూడెం గ్రామ సర్పంచ్ బందెయ్యపై జరిగిన దాడిని ఫరూక్ నగర్ మండలం ఉప్పరిగడ్డ గ్రామ సర్పంచ్ చందు నాయక్ తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా ఈరోజు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు ర్యాకలి శ్రీనివాస్ మరియు వివిధ గ్రామాల సర్పంచ్ లు పాల్గొని మాట్లాడుతూ జాతర ఉత్సవాల వేళ ఒక గ్రామ ప్రథమ పౌరుడిపై కుల వివక్షతో రాజకీయ కక్షలతో దాడి చేయడం అత్యంత దారుణమని కులం తక్కువని జాతర చేయనివ్వకపోవడం మారణాయుధాలతో దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. సర్పంచ్‌లకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన అన్నారు.ఈ ఘటనపై పోలీసులు తక్షణమే స్పందించి బాధ్యులైన వారిని వారి వెనుక ఉన్న సూత్రధారులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్ బందెయ్యకు నియోజకవర్గంలోని సర్పంచులందరూ అండగా ఉంటారని బాధితుడికి న్యాయం జరిగే వరకు పోరాడతామని స్పష్టం చేశారు.ఈ మీడియా సమావేశం లో సర్పంచ్ ల సంఘము అధ్యక్షులు చించొడ్ సర్పంచ్ ర్యాకలి శ్రీనివాస్,ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, వెలిజెర్ల సర్పంచ్ బాబు నాయక్, ఎలికట్ట సర్పంచ్ నర్సింహా, మాజీ ఎంపీపీ ఖాజా ఇద్రిస్ అహ్మద్, బాలరాజ్,మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## విజ్ఞాన్ కాలేజీ యజమాని విశ్వనాధ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

● కీర్తిశేషులు ప్రతాప్ లింగం సేవలు చిరస్మరణీయం



తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 26: షాద్ నగర్ పట్టణానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయ ఉద్యోగి వి ప్రతాప్ లింగం సేవలు చిరస్మరణీయమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ప్రతాప్ లింగం ఆకస్మిక మృతి పట్ల ఆదివారం వారి స్వగృహానికి వెల్లి ఆయన కుమారుడు విజ్ఞాన్ కళాశాల చైర్మన్ విశ్వనాధ్ ను కలుసుకొని పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ సందర్భంగా శివకుమార్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే తో పాటు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కరుణాకర్, కౌన్సిలర్ అప్పీ,ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్,రఘు నాయక్,మహబూబ్,తదితరులు పరామర్శించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

● టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి





తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 26: వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గొట్లకొండ తండా లో మొట్టమొదటగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతు యాసంగి సీజన్ కీ సంబందించిన వడ్లు ప్రభుత్వం కొనుగోలు చేయడమే కాకుండా సన్నవడ్ల కు 2389మద్దత్తు ధర ఇస్తూ 500రూపాయల బోనస్ కూడా ప్రభుత్వం రైతులకు 48గంటలలో వారి అకౌంట్ల ల లో జమచేయడం జరుగుతుంది.కావున రైతులు అందరు మీకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు సెంటర్ లలో అమ్ముకొని దళారుల చేత మోసపోకుండా ఉండాలి,అని కోరారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, స్థానిక ఎంపీడీఓ యాసం లావణ్య,ఏపీఎం కిరణ్ కుమార్,జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులు రజిత,జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహన్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్ పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను ప్రకాష్, చల్లా శ్రీపాల్ రెడ్డి,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మేరబోయిన రమేష్, దుడిమెట్ల కొమురయ్య జిల్లా మెంబెర్ దుడిమెట్ల రాజు, వెంకట్ రామ్, యూత్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్, చల్లా రగోత్తం రెడ్డి గుంటుపల్లి ప్రభాకర్ రావు,సాయిరెడ్డి పల్లి సర్పంచ్ బండారు పెళ్లి వినయ కుమారి శ్రీనివాస్ రావు, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్య, గొట్ల కొండ సర్పంచ్ జనార్ధన్, బంజర్ పల్లి సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్, పిట్టకాలబొడ్ తండా సర్పంచ్ బాధవత్ సూర్య, నెక్కొండ తండా సర్పంచ్ బానోత్ రవి కుమార్, మహిళ సంఘ సభ్యులు వివో అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద దేవి

**పాల్గొన్న డిఎం&హెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిష్ చంద్ర రెడ్డి**




**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఎంజీఎం నర్సింగ్ స్కూల్ నుంచి ప్రారంభమైన అవగాహన ర్యాలీని జెండా ఊపి వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారదా దేవిప్రారంభించారు. అనంతరం ఎంజీఎం అకాడమిక్ హాల్ నందు నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి హాజరై మాట్లాడుతూ...సమాజ భాగస్వామ్యంతోనే మలేరియా నియంత్రణ సాధ్యమవుతుందని తెలిపారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ"మలేరియాను అంతం చేసే దిశగా కృషి చేస్తున్నామని,ఈ సంవత్సరం ఇప్పుడు మనం చేయగలం ఇప్పుడు మనం తప్పక చేయాలి అనే నినాదం స్ఫూర్తితో 2030 సంవత్సరం నాటికి మలేరియా రహిత సమాజం దిశగా అందరం కృషి చేయాలని కోరారు.ప్రత్యేకించి ఆరోగ్య కార్యకర్తలు,మున్సిపల్ సిబ్బంది కీటక జనిత వ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకోవాలని,కీటక జనిత వ్యాధుల పట్ల విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,నీరు నిల్వ ఉన్న ప్రాంతాలలో యాంటీ లార్వెల్ ఆపరేషన్లు నిర్వహించాలని అదేవిధంగా ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధుల బారిన పడకుండా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా మలేరియా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ప్రదర్శనశాలను ఆసక్తిగా తిలకించి పలు సూచనలు చేశారు.మలేరియా వ్యాధి నివారణ అవగాహన కోసం తయారు చేసిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు మాట్లాడుతూ... జిల్లాలో మలేరియా నివారణ కు చేపడుతున్న కార్యక్రమాలు వివరించారు.ఈ సంవత్సరం జిల్లాలో ఇప్పటివరకు ఒకే కేసు మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నమోదయిందని,జిల్లాలోని వ్యాధి ప్రభావిత ప్రాంతాలలో మలేరియా వాహక నిర్ధారణ పరీక్షల శిబిరాలను నిర్వహించడం జరిగిందని,తద్వారా మలేరియా వ్యాధి ముప్పును ముందుగానే గ్రహించి అరికట్టామని తెలిపారు.ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిష్ చంద్ర రెడ్డి మాట్లాడుతూ...మలేరియా వ్యాధిగ్రస్తులకు ఎంజీఎం వైద్యశాలలో అందిస్తున్న సేవల గురించి వివరించారు.జిల్లా మలేరియా అధికారిని కే రజిని మాట్లాడుతూ...మలేరియా వ్యాధి లక్షణాలు,కీటక జణిత వ్యాధులు రాకుండా తీసుకోవలసిన నివారణ చర్యల గురించి వివరించుచు ప్రజలు ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి,డిఎం&హెచ్ఓ డాక్టర్ బి.సాంబశివరావు,ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ హరిష్ చంద్ర రెడ్డి,డిప్యూటీ డిఎం&హెచ్ఓ లు డాక్టర్ ప్రకాష్,డాక్టర్ కొమురయ్య,ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్,డిప్యూటీ డెమో అనిల్,మలేరియా కార్యాలయ సిబ్బంది సదానందం, విజయేంద్ర కుమార్,మున్సిపల్ సూపర్వైజర్ మధుకర్,నాగిరెడ్డి, అంజద్ అలీ,నాగరాజు, రాధాకృష్ణ,సత్యనారాయణ, రత్నాకర్,కుమార స్వామి,చక్రపాణి,నర్సింగ్ స్కూల్ విద్యార్థులు సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఆశా కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నూతన వధువరులను ఆశీర్వదించిన నర్సంపేట ఎమ్మెల్యే మాధవరెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు క్రి:శే రామరపు వీరన్న -శైలజ ల కుమార్తె లిఖిత -దిలీప్ కుమార్ ల వివాహ వేడుకకి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి,వారి వెంట టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్ చౌహన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్, మాదటి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,ప్రకాష్ నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ మార్కెట్ డైరెక్టర్స్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మెర బోయిన రమేష్, చల్లా శ్రీపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ యూత్ ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్,సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డి మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ చల్లా రగోత్తం రెడ్డి,రామరాపు రాము గుంటుపల్లి ప్రభాకర్ రావు నేతుల సారంగం వనం యాకంతం, పత్తిపాక సర్పంచ్ లావుడ్యా సామ్య బంజర్ పల్లి సర్పంచ్ భూక్యా రమేష్ రాథోడ్ పిట్టకాలబోడ్ తండా సర్పంచ్ బాధవత్ సూర్య,నెక్కొండ తండా సర్పంచ్ బానోత్ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత ప్రదర్శనతో మెరిసిన యాదవ్ భుడోకన్ కరాటే క్లబ్



**షాద్ నగర్ నుండి 33 మంది పాల్గొనడం విశేషం గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌లో భాగస్వామ్యం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 26:** తెలంగాణ రాష్ట్రంలోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో విజన్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ నిర్వహించిన ప్రతిష్టాత్మక గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కరాటే కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ మహత్తర ఈవెంట్ భారతదేశానికి అంతర్జాతీయ స్థాయిలో గౌరవాన్ని తీసుకువచ్చేలా నిలిచింది. ప్రపంచవ్యాప్తంగా ఒక కొత్త రికార్డు సృష్టించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 1200కి పైగా కరాటే క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ కరాటే ప్రదర్శనలో భాగంగా పాల్గొన్న సభ్యులు కేవలం 20 నిమిషాల వ్యవధిలో 40 సార్లు "కతా" ప్రదర్శన చేయడం విశేషంగా నిలిచింది. ఈ సమూహ ప్రదర్శన క్రమశిక్షణ, సమన్వయం, శారీరక దృఢత్వానికి ప్రతీకగా నిలిచి ప్రేక్షకులను ఆకట్టుకుంది.ఈ గొప్ప కార్యక్రమంలో వైబీకెస్ఐ యాదవ్ భుడోకన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్, షాద్ నగర్ నుండి మొత్తం 33 మంది సభ్యులు పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు. గ్రామీణ ప్రాంతం నుంచి వచ్చిన ఈ క్రీడాకారులు అంతర్జాతీయ వేదికపై తమ నైపుణ్యాన్ని ప్రదర్శించడం గర్వకారణంగా నిలిచింది. క్లబ్‌కు చెందిన ఇన్‌స్పెక్టర్లు గోపి, వినయ్, హర్షిక, రాహుల్, ఉప్తేజ్ వంటి ప్రముఖ శిక్షకులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ శిష్యులకు మార్గనిర్దేశం చేశారు. వారి శిక్షణ, క్రమశిక్షణతోనే విద్యార్థులు ఈ స్థాయికి చేరుకున్నారని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమం డెప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ ఆధ్వర్యంలో అత్యంత సమర్థంగా నిర్వహించబడింది. ఆయన మార్గదర్శకత్వం, ప్రణాళికాబద్ధమైన నిర్వహణ వల్ల ఈ భారీ ఈవెంట్ విజయవంతమైంది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రేరణగా నిలిచారు.పాల్గొన్న క్రీడాకారులు మాట్లాడుతూ, ఇలాంటి అంతర్జాతీయ స్థాయి వేదికపై ప్రదర్శన ఇవ్వడం తమకు ఎంతో గర్వంగా ఉందని, భవిష్యత్తులో ఇంకా మెరుగైన ప్రదర్శనతో దేశానికి పేరు తీసుకురావాలని సంకల్పం వ్యక్తం చేశారు.స్థానికంగా షాద్ నగర్ ప్రాంతానికి చెందిన ఈ క్రీడాకారుల విజయాన్ని చూసి తల్లిదండ్రులు, క్రీడాభిమానులు ఆనందం వ్యక్తం చేశారు. యువత క్రీడల వైపు మళ్లి శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని స్పష్టమైన సందేశం వెళ్లింది.మొత్తంగా ఈ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కరాటే ఈవెంట్ కేవలం ఒక రికార్డు మాత్రమే కాకుండా, యువతలో క్రమశిక్షణ, పట్టుదల, కృషి ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చనే నమ్మకాన్ని పెంచిన ప్రేరణాత్మక కార్యక్రమంగా నిలిచింది.

# క్రీడా స్ఫూర్తికి తోడుగా నిలిచిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**• ఎన్ఎస్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌కు అంజయ్య యాదవ్ ఆర్థిక సహాయం**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 26:** నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో నిర్వహించిన ఎన్ ఎస్ పి ఎల్ సీజన్ -12 క్రికెట్ టోర్నమెంట్ ఉత్సాహంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గారు ప్రత్యక్షంగా హాజరు కాలేకపోయినా, విజేతలకు ప్రోత్సాహకంగా రూ. 30,000 నగదు బహుమతిని అందజేశారు. ఈ బహుమతిని సర్పంచ్ కొడిచెర్ల రాజేశ్వరి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గోవిందు అశోక్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకుల చేతుల మీదుగా విజేతలకు అందించడం జరిగింది. గ్రామ యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు ఆయన తన వంతు సహకారం అందించినట్లు తెలిపారు. స్థానిక యువత, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ టోర్నమెంట్‌ను విజయవంతం చేశారు.

# గ్రామ ప్రథమ పౌరుడిపై దాడి అమానుషం


**• బలహీన వర్గాలపై దాడులు ఆందోళనకరం • ఫాస్ట్ ట్రాక్ కోర్టులతో నిందితులను కఠినంగా శిక్షించాలి: బహుజన సమాజ్ పార్టీ రాజు**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 26:** చౌదర్ గూడా మండలం ఎలుకగూడ గ్రామంలో సర్పంచ్ బందయ్యపై జరిగిన దాడిని బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) నేత రాజు తీవ్రంగా ఖండించారు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తవుతున్నా, ఇంకా బడుగు బలహీన వర్గాలపై ఇలాంటి దాడులు కొనసాగుతుండడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామానికి ప్రథమ పౌరుడైన సర్పంచ్‌పై దాడి జరగడం ప్రజాస్వామ్యానికి మచ్చతెచ్చే ఘటనగా పేర్కొన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన నాయకుడిపై దాడి చేయడం అమానుష చర్య మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్య వ్యవస్థపై నేరుగా దాడి చేసినట్టేనని అన్నారు.అగ్రవర్ణ కులాల ఆధిపత్య భావజాలం కారణంగా బడుగు, బలహీన వర్గాల నాయకత్వాన్ని అంగీకరించలేక ఇలాంటి దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. సామాజిక సమానత్వాన్ని దెబ్బతీసే ఈ విధమైన ఘటనలను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడటం అధికారుల బాధ్యత అని, గ్రామాల్లో శాంతి, భద్రతలు కాపాడటానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. బలహీన వర్గాల నాయకులకు రక్షణ కల్పిస్తూ, వారి స్వరానికి గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు.ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలంటే సమాజంలోని ప్రతి వర్గం పరస్పర గౌరవం, సమానత్వం పాటించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

# తొర్రూర్ జామా మసీదు ఆస్తుల తనిఖీ

**• అదనపు కలెక్టర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన అధికారులు • 27 గదులు, 4 షాపుల అగ్రిమెంట్ల పరిశీలన**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూర్ ప్రతినిధి (సాంబ పస్తం) ఏప్రిల్ 26:** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక జామా మసీదు ఆస్తులను శనివారం ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ ఆదేశాల మేరకు వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ నజీముద్దీన్, మండల నాయబ్ తహసిల్దార్ నరసయ్య, మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి, ఎండి సలీంల బృందం మసీదును సందర్శించింది.మసీదుకు సంబంధించిన 27 గదులు, 4 షాపుల అగ్రిమెంట్ పత్రాలను అధికారులు నిశితంగా పరిశీలించారు. ప్రస్తుత షాపు యజమానుల నుండి లీజు గడువు మరియు ఇతర వివరాలను సేకరించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ సర్వే నిర్వహించామని, సేకరించిన పూర్తి వివరాలను నివేదిక రూపంలో జిల్లా కలెక్టరేట్‌కు అందజేస్తామని తెలిపారు.మసీదు కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండి అలీమ్, అమీర్ మాట్లాడుతూ.. 15 ఏళ్ల లీజు కాలపరిమితి ముగిసినా షాపులను ఖాళీ చేయకుండా కొంతమంది యజమానులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కమిటీ తరపున నోటీసులు ఇచ్చినా స్పందించకపోవడంతో జిల్లా వక్ఫ్ అధికారుల దృష్టికి తీసుకెళ్లామని,అందుకే ఈ తనిఖీలు చేపట్టారని వివరించారు. మసీదు అభివృద్ధికి షాపు యజమానులు ఆటంకం కలిగించకుండా అధికారులకు సహకరించాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఆఫీసర్ రవీందర్, మసీదు కమిటీ సభ్యులు మరియు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

**- మార్కెట్ కమిటీ చైర్మన్ హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ హరిప్రసాద్**



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణ వాస్తవ్యులు గొల్లపెల్లి రమ -రాములు ల కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా వారి ఇంటిగృహప్రవేశం కార్యక్రమంనికి విచ్చేసి రిబ్బన్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేసిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,ఉపసర్పంచ్ సింగం శ్రావణి -ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి దయ్యాలా సదానందం, జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల అధ్యక్షులు లావుడ్యా తిరుమల్, పట్టణ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ మాదటి శ్రీనివాస్ కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి,నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి బొమ్మెరాబోయిన రమేష్, చల్లా శ్రీపాల్ రెడ్డి, వార్డ్ సభ్యులు రామరాపు శిరీష -రాము చల్లా రగోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కటాక్షంతో గ్రామ ప్రజలకు మంచి జరగాలి

- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి
- ఈదులపల్లి గ్రామంలో రేణుకా ఎల్లమ్మ నూతన ఆలయ మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం





**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 26:** షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం ఈదులపల్లి గ్రామంలో రేణుక ఎల్లమ్మ నూతన ఆలయ ప్రారంభోత్సవ మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవంలో ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ అమ్మవారి కటాక్షంతో గ్రామ ప్రజలు సుఖశాంతులతో నిండాలని, ప్రజలందరికీ ఆరోగ్యం, ఐశ్వర్యం,ఐక్యత కలగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదులపల్లి గ్రామ సర్పంచ్ సులోచన గణేష్ గౌడ్, మోత్కులగూడ సర్పంచ్ లావణ్య రమేష్,మోత్కులగుడ మాజీ సర్పంచ్ నరసింహులు,ఈదులపల్లి ఉపసర్పంచ్ సంధ్య శేఖర్,బీఆర్ఎస్ నాయకులు జయరాం గౌడ్,నర్సిములు గౌడ్,వార్డు మెంబెర్స్,కుమారస్వామి,రాలబండి అనూష శ్రావణ్ గౌడ్,శ్రీధర్ గౌడ్,జి.హనుమంత్ గౌడ్,మౌనిక ప్రవీణ్,బస్వ శేఖర్ మరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ ఆయుబ్‌కి ఘన సన్మానం

- నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల బ్లాక్ కాంగ్రెస్ తరపు నుండి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ని ఘనంగా సన్మానించిన నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్.వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా ఎన్నికైన తర్వాత తొలి సారిగా నెక్కొండకు విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ని నెక్కొండ మార్కెట్ కార్యాలయంలో ఘనంగా సన్మానించిన నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్. ఈ సందర్భంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, ఆదేశానుసారం నెక్కొండ బ్లాక్ పరిధిలోని నెక్కొండ, చెన్నారావుపేట, ఖానాపురం మండలాల కు సంబంధించిన బూత్ ఏజెంట్ల జాబితాను వారికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొనిజేటి బిక్షపతి ,కాంగ్రెస్ నాయకులు చల్లా రగోతం రెడ్డి, రాంపల్లి శ్రావణ్, చాగంటి తిరుమల్, గరికపాటి కృష్ణారావు, రావుల భాస్కర్ రెడ్డి , బోళ్ల శివ, బి అఖిల్, బి నరేందర్, భానోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# అప్పలరావుపేట్ బస్టాండ్ సెంటర్లో చదివేంద్రం ప్రారంభించిన సర్పంచ్ ఉడుగుల అశోక్ కుమార్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని అప్పలరావుపేట్ బస్టాండ్ సెంటర్లో ప్రయాణికులకు ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున ప్రయాణికులకు చలివేంద్రాన్ని సదుపాయాన్ని గ్రామ పాలకవర్గం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ ఊడుగుల.అశోక్ కుమార్,ఉప సర్పంచ్ మాలి.బిక్షం వార్డు సభ్యులు యాసం.హరికృష్ణ, బోల్ల.కుమారస్వామి గ్రామస్తులు వడ్డే.ఏకాంబ్రం, కొయ్యడి.శ్రీనివాస్,ఊడుగుల. రాజు,రావుల ఆనందం,తిప్పని. సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న చిన్నకోర్వోల్ గ్రామ సర్పంచ్ బానోతు అనిత -భద్రు నాయక్



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్వోలు గ్రామానికి చెందిన బొల్లం యాకయ్య- విజయ దంపతుల కుమారుడు బొల్లం అఖిల్ -విశ్విత నిశ్చితార్థం వేడుక వైభవంగా జరిగింది.ఈ శుభకార్యానికి చిన్నకోర్వోల్ గ్రామ సర్పంచ్ బానోతు అనిత- భద్రు హాజరై, కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. వివాహ బంధంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తో పాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆత్మకూరు శ్రీనివాస్ ఎల్ఐసి ,పడాల రాజ్ కుమార్,గుగులోతు సురేష్ మరియు బంధుమిత్రులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఏప్రిల్ 26:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పారావు పేట అవుసల్ తండా మాజీ సర్పంచ్ మాలి జవారహార్ లాల్, కళావతి కుమారుడు మిను-సోను ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర మాజీ పంచాయతీ రాజ్ ట్రిబ్యునల్ మెంబర్ గటిక అజయ్ కుమార్, నెక్కొండ మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య ,మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి,మాజీ సర్పంచ్ వడ్డే సురేష్,మాజీ సర్పంచ్ బొల్లెబోయిన వీరస్వామి,మాజీ ఎంపీటీసీ యాసం బాలకృష్ణ పార్టీ అధ్యక్షులు దామోదర్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ కమిటీ ఎన్నిక



**తొలిఅక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 26 :** నర్సింహులపేట గ్రామ యూత్ అధ్యక్షుడిగా నిమ్మల శీను , ఉపాధ్యక్షుడిగా జంపాల శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శిగా ఏర్పుల యాకన్న ను ఎన్నుకున్నట్లు ఆదివారం.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అధ్యక్ష ఉపాధ్యక్షులు మాట్లాడుతూ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తామన్నారు.

# శంషాబాద్ లిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న ఎలుక గూడెం సర్పంచ్ బందయ్య

- పరామర్శించిన జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ





**తొలి అక్షరం/షాద్ నగర్,ఏప్రిల్ 26:** జిల్లేడు చౌదరిగుడా మండలం ఎలుకగూడ గ్రామ సర్పంచ్ బందయ్య నిన్న జరిగిన దాడిలో గాయపడి శంషాబాద్ లిమ్స్ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని జాతీయ బీసీ సేన అధ్యక్షులు బర్క కృష్ణ రాష్ట్ర అధ్యక్షులు ఎం వరప్రసాద్ యాదవ్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి షాద్నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్యాట జయ శ్రీకాంత్ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు పోలేపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు సర్పంచ్ బందయ్యను వారి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించడం జరిగింది అక్కడ ఉన్న డ్యూటీ డాక్టర్స్ తో మాట్లాడి ఐసీయూలో ఉన్న బందయ్యా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు మరియు బందయ్య సతీమణి అలాగే తన కుమారుడితో దాడి జరిగిన విషయం గురించి అడిగి తెలుసుకున్నారు సర్పంచ్ బందయ్య పై జరిగిన దాడిని ఖండిస్తూ జాతీయ బీసీ సేన తమకు అండగా నిలబడతామని హామీ ఇచ్చారు.

# కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక

- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా...
- నర్సింహులపేట గ్రామ శాఖ అధ్యక్షుడిగా మంచినీళ్ల రఘు





**తొలి అక్షరం/నర్సింహులపేట, ఏప్రిల్ 26:** నర్సింహుల పేట గ్రామ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకాగ్రీవంగా ఏర్పాటు చేసినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జీనుకల రమేష్ తెలిపారు. ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ ఆదేశాల మేరకు గ్రామ కాంగ్రెస్ నాయకులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అనంతరం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మంచినీళ్ల రఘు ను ఏకాగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధ్యక్షుడిగా బత్తుల రమేష్, గ్రామ ప్రధాన కార్యదర్శిగా దోమల యాదగిరి లను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్దమాముల యాకయ్య, ఉపసర్పంచ్ కాస యాకయ్య, ఎర్రనాగి వెంకన్న, మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, అల్వాల శ్రీనివాస్, ఎర్ర రవి, యాకయ్య, సంపత్ రవి యూత్ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దాడులు... సమాజానికి ప్రమాదం

- సర్పంచ్ బందయ్యపై దాడి ప్రజాస్వామ్యానికి మచ్చ
- బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీను ఆగ్రహం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఏప్రిల్ 26:** గ్రామీణ స్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలపరిచే కీలక వ్యవస్థ అయిన పంచాయతీ రాజ్ వ్యవస్థపై జరుగుతున్న దాడులు సమాజానికి ప్రమాదకర సంకేతాలని బీసీ సేన రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు సదర్ శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. చౌదరిగూడ మండలం ఎలుకగూడెం గ్రామ సర్పంచ్ బందయ్యపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.గ్రామానికి ప్రథమ పౌరుడైన సర్పంచ్‌పై దాడి జరగడం కేవలం వ్యక్తిగత వైరం కాదు, ప్రజాస్వామ్య విలువలపై జరిగిన దాడిగా పరిగణించాలన్నారు. ప్రజల నమ్మకంతో ఎన్నికైన నాయకులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజల ఓటు హక్కు, ప్రజాస్వామ్య విధానాలపై నేరుగా ప్రభావం చూపుతుందని తెలిపారు.ఇటీవల కాలంలో బలహీన వర్గాలకు చెందిన ప్రజాప్రతినిధులపై దాడులు పెరుగుతున్నాయని, ఇది సామాజిక సమతౌల్యానికి ముప్పు అని ఆయన పేర్కొన్నారు. అణగారిన వర్గాల నుంచి ఎదిగిన నాయకులను అడ్డుకోవాలనే ఉద్దేశంతో కొందరు దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు.దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత సర్పంచ్‌కు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు.ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు ఉన్నాయని, వాటిని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సదర్ శీను పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతి భద్రతలు కాపాడటం కోసం అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

- మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సతీష్ గౌడ్ డిమాండ్



**తొలి అక్షరం/నర్సింహులపేట ఏప్రిల్ 26:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని నర్సింహులపేట మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చిర్ర సతీష్ గౌడ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరుని తొలగించి వీబీజీ -రామ్ జీ అనే పేరును పెట్టడాన్ని మరియు అందులో మార్పులు చేర్పులు చేయడానికి నిరసిస్తూ కేకేసి తెలంగాణ రాష్ట్ర చైర్మన్ కౌశల్ సమీర్ గారి పిలుపు మేరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (యంజిఎన్ఆర్ఈజిఏ) బచావో సంగ్రామం లో భాగంగా బాస్ తండా గ్రామపంచాయతీ సర్పంచ్ క్రాంతి ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల వద్ద సంతకాల సేకరణ మరియు పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ...దేశంలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్న పేదప్రజలు వలసలను నివారించడానికి ఆ నాటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారి సారధ్యంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామీణ ప్రాంత ప్రజలకు వంద రోజులు పాటు ఉపాధిని వారికి తోడ్పాటు అందించేందుకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని అట్టి పథకానికి ఈరోజు మోడీ ప్రభుత్వం ఆంక్షలు విధిస్తూ పథకం పేరు విబిజి రాంజీ గా మారుస్తూ కొన్ని సవరణలు తీసుకొచ్చిందని అట్టి సవరణలు అఖిలభారత అసంఘటిత మరియు కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు తక్షణమే ఆ పథకాన్ని హడావిడిగా కొనసాగించాలని వారి డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం గ్రామ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ గ్రామ నాయకులు శ్రీనివాస్ నరేష్ హరిలాల్ వీరన్న ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్ధవ్ 'సేన'లో మళ్లీ చీలిక సంకేతాలు.. బీజేపీ నేతలతో ఎంపీల సమావేశాలు

**ముంబై:** మహారాష్ట్ర మాజీ సీఎం, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే మరో చీలిక ఎదుర్కోనున్నట్లు కనిపిస్తున్నది. ఆయన పార్టీకి చెందిన కొందరు ఎంపీలు బీజేపీ నేతలతో సమావేశం కావడం అనుమానాలకు తావిస్తున్నది. మరాఠ్వాడా ప్రాంతంలో ఆ పార్టీకి చెందిన ప్రముఖ నేత, మూడుసార్లు లోక్‌సభ ఎంపీగా ఎన్నికైన సంజయ్ జాదవ్, ముంబైలోని ఉద్ధవ్ ఠాక్రే నివాసమైన మాతోశ్రీలో జరిగిన కీలక సమావేశానికి గైర్హాజరయ్యారు. అలాగే సేనా భవన్‌లో ఏర్పాటు చేసిన పార్టీ కార్యవర్గ సభ్యుల మరో సమావేశానికి కూడా ఆయన హాజరు కాలేదు. దీంతో సంజయ్ జాదవ్ గైర్హాజరు పార్టీ వర్గాల్లో ఆందోళనలు రేకెత్తించింది. అప్పటి నుంచి ఆయన అందుబాటులో లేరని పార్టీ వర్గాలు తెలిపాయి. కాగా, శివసేన (యూబీటీ)కి చెందిన హింగోలి నియోజకవర్గం ఎంపీ నాగేష్ పాటిల్ అష్టికర్, యవత్మల్-వషీం నియోజకవర్గం ఎంపీ సంజయ్ దేశ్‌ముఖ్ కలిసి ఇటీవల కేంద్ర మంత్రి ప్రతాపరావు జాదవ్ ఢిల్లీలో ఇచ్చిన విందుకు హాజరయ్యారు. ఆ తర్వాత కొన్ని రోజులకే కేంద్ర హోంమంత్రి అమిత్ షాను సంజయ్ జాదవ్ ఢిల్లీలో కలిసినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ఏదో రాజకీయ మంతనాలు జరుగుతున్నాయన్న ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. మరోవైపు శివసేన (యూబీటీ) అగ్రనాయకత్వం, ఆ పార్టీ ఎంపీల మధ్య



సమన్వయం లేనట్లు తెలుస్తున్నది. దీని పట్ల కొందరు ఎంపీలు ఆందోళన వ్యక్తం చేసినట్లు సమాచారం. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ పేలవ ప్రదర్శనకు ఇది కారణమని వారు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు ఎంపీలు చూస్తున్నట్లు తెలుస్తున్నది.

# కూలీలపై పోలీస్ అధికారి కాల్పులు.. ఒకరు మృతి, మరొకరికి గాయాలు



**న్యూఢిల్లీ:** ఒక పోలీస్ అధికారి కొందరు కూలీలపై కాల్పులు జరిపాడు. ఈ సంఘటనలో ఒక కూలీ మరణించాడు. మరో కూలీ గాయ పడ్డాడు. కాల్పుల ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పారిపోయిన ఆ పోలీస్ అధికారిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. ద్వారకాలోని జాఫర్‌పూర్ కలాన్ ప్రాంతంలో కొన్ని కూలీల కుటుంబాలు నివసిస్తున్నాయి. ఆదివారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో కొందరు కూలీలు పార్టీ చేసుకు న్నారు. కాగా, ఆ కూలీలు పెద్దగా శబ్దాలు చేయడంతో సమీపంలో నివసించే పోలీస్ అధికారి అక్కడకు వచ్చాడు. ఈ సందర్భంగా వారితో వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన ఆ పోలీస్ అధికారి తన వద్ద ఉన్న రివాల్వర్‌తో కూలీల గుంపుపై కాల్పులు జరిపాడు. ఇద్దరు కూలీలు గాయపడగా వారిని ఆసుపత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ ఒక కూలీ మరణించాడు. మరోవైపు కాల్పుల సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కూలీలపై కాల్పులు జరిపిన తర్వాత పారిపోయిన పోలీస్ అధికారి కోసం బృందాలు వెతుకుతున్నాయని పోలీస్ అధికారి తెలిపారు.

# దేవుడి ఊరేగింపు సందర్భంగా కూలిన వంతెన.. తర్వాత ఏం జరిగిందంటే



**బెంగళూరు:** దేవుడి ఊరేగింపు సందర్భంగా చిన్న కాలి వంతెన కూలింది. దీంతో దేవుడి పల్లకీ మోస్తున్న వారితో సహా కొందరు భక్తులు కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది గాయపడ్డారు. కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లా మూడ్‌బిద్రి సమీపంలో ఈ సంఘటన జరిగింది. పుచ్చెమొగరులోని బావడ బైలు వద్ద ధర్మనేమ ఉత్సవం నిర్వహించారు. ఆ సందర్భంగా తాకోడే బార్కే దేవతల ఉత్సవ మూర్తులను పల్లకీలో ఊరేగించారు.

కాగా, 50 ఏళ్లనాటి పురాతన కాలి వంతెన మీదుగా దేవుడి ఊరేగింపు వెళ్లింది. అయితే మేళతాళాలు దాటిన తర్వాత ఆ వంతెన కూలిపోయింది. దీంతో దేవుడి పల్లకీ మోస్తున్న వారితో సహా వెనుక ఉన్న భక్తులు కింద పడిపోయారు. కాంక్రీట్, రాళ్లు పడటంతో ఎనిమిది మంది గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ వంతెన కూలిన ఘటనపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ షాకింగ్ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# బర్త్ డే పార్టీలో కేక్ పూయడంపై వివాదం.. కాల్పుల్లో ముగ్గురు మృతి 3

**లక్నో:** బర్త్ డే జరుపుకున్న వ్యక్తి ముఖానికి కేక్ పూయడంపై వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో పుట్టిన రోజు జరుపుకున్న వ్యక్తి గన్‌తో కాల్పులు జరిపాడు. ఈ సంఘటనలో ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఉత్తరప్రదేశ్‌లోని బులంద్‌షహర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఖుర్జా నగర్ ప్రాంతానికి చెందిన జీతు సైని శనివారం రాత్రి ఒక జిమ్‌లో తన పుట్టిన రోజు వేడుక జరుపుకున్నాడు. బర్త్ డే వేడుకలో పాల్గొన్న అమర్‌దీప్ సైని అతడి ముఖానికి కేక్ పూశాడు. దీంతో వారిద్దరి మధ్య గొడవ జరిగింది. కాగా, అమర్‌దీప్ సైని బంధువులైన



మనీష్ సైని, ఆకాష్ సైని ఈ వివాదంలో జోక్యం చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆగ్రహించిన జీతు సైని గన్ తెచ్చి వారిపై కాల్పులు జరిపాడు. ఆ తర్వాత తన అను చరులతో కలిసి అక్కడి నుంచి పారిపోయాడు. కాల్పుల్లో గాయపడిన అమర్‌దీప్, మనీష్, ఆకాష్‌ను ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ ముగ్గురు అప్పటికే మరణించినట్లు డాక్టర్లు నిర్ధారించారు. మరోవైపు ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఫోరెన్సిక్ బృందం కూడా అక్కడకు చేరుకుని ఆధారాలు సేకరించింది.

# పార్టీ మారిన ఎఫెక్ట్.. 18 లక్షల మంది ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్లను కోల్పోయిన రాఘవ్ చద్దా




**న్యూఢిల్లీ:** ఆమ్ ఆద్మీ పార్టీ కీలక నాయకుడు, రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దా అనూహ్యంగా భారతీయ జనతా పార్టీలో చేరడం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. అరవింద్ కేజ్రీవాల్‌కు అత్యంత ఆప్తుడిగా, పార్టీలో నంబర్ టూ నాయకుడిగా చలామణి అయిన చద్దా, ఏప్రిల్ 24, 2026న తనతో పాటు మరో ఆరుగురు రాజ్యసభ సభ్యులను తీసుకుని కమలం గూటికి చేరడం రాజకీయ వర్గాలను విస్మయానికి గురిచేసింది. ఆమ్ ఆద్మీ పార్టీలో అవినీతి పెరిగిపోయిందని, అక్కడ కొనసాగడం తన వల్ల కాదంటూ ఆయన పార్టీ మార్పుపై వివరణ ఇచ్చినప్పటికీ, ఈ పరిణామం ఆయన వ్యక్తిగత ఇమేజ్‌పై, ముఖ్యంగా సోషల్ మీడియాలో తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపింది.

రాఘవ్ చద్దా బీజేపీ కండువా కప్పుకున్న కేవలం 48 గంటల వ్యవధిలోనే ఆయన ఇన్‌స్టాగ్రామ్ ఖాతా నుంచి ఫాలోవర్లు భారీ సంఖ్యలో వైదొలగడం చర్చనీయాంశంగా మారింది. యువతలో, ముఖ్యంగా జెన్-జీ ఓటర్లలో విశేషమైన క్రేజ్ ఉన్న చద్దా నిర్ణయాన్ని నెటిజన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. పార్టీ మారకముందు ఆయనకు సుమారు 1.46 కోట్ల మంది ఫాలోవర్లు ఉండగా, బీజేపీలో చేరిన మరుసటి రోజే దాదాపు 10 లక్షల ఫాలోవర్లను కోల్పోగా.. 48 గంటల్లో దాదాపు 18 లక్షల మంది ఆయన్ని అన్‌ఫాలో చేసినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. సోషల్ మీడియా చరిత్రలో ఒక రాజకీయ నాయకుడు ఇంత తక్కువ సమయంలో ఇంత పెద్ద ఎత్తున ఫాలోవర్లను కోల్పోవడం అరుదైన విషయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. యువత సోషల్ మీడియా వేదికగా పెద్ద ఎత్తున 'అన్‌ఫాలో' క్యాంపెయిన్ నిర్వహించడం ఆయన పాపులారిటీకి పెద్ద దెబ్బగా పరిణమించింది. ఆమ్ ఆద్మీ పార్టీ సిద్ధాంతాలను నమ్మి ఆయనను ఆరాధించిన అభిమానులు, ఇప్పుడు ఆయన తీసుకున్న రాజకీయ నిర్ణయాన్ని ఒక అవకాశవాద చర్యగా భావిస్తూ తమ నిరసనను డిజిటల్ రూపంలో తెలియజేస్తున్నారు. ఈ పరిణామం రాఘవ్ చద్దా రాజకీయ భవిష్యత్తుపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనన్న ఉత్కంఠ ఇప్పుడు అందరిలోనూ నెలకొంది.

# రాహుల్, అఖిలేష్ దిష్టిబొమ్మల దహనం.. బీజేపీ మహిళా ఎమ్మెల్యేకు కాలిన గాయాలు



**లక్నో:** మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించడంపై బీజేపీ నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. అయితే మంటలు అంటుకుని బీజేపీ మహిళా ఎమ్మెల్యేకు కాలిన గాయాలయ్యాయి. ఉత్తరప్రదేశ్‌లోని బహ్రాయిచ్‌లో ఈ సంఘటన జరిగింది. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో 'మహిళా జనాక్రోష్ మార్చ్' నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధినేత అఖిలేష్ యాదవ్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దిష్టి బొమ్మలకు బీజేపీ మహిళా ఎమ్మెల్యే అనుపమ జైస్వాల్ నిప్పు అంటించారు. కాగా, ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో బీజేపీ మహిళా ఎమ్మెల్యే అనుపమ జైస్వాల్ ము ఖానికి మంటలు అంటుకున్నాయి. ఆమె ను దుటిపై కాలిన గాయాలయ్యాయి. ఆమె తలమీద జుట్టులో కొంతభాగం కాలిపోయింది.

మరోవైపు పక్కనే ఉన్న స్పందించారు.

# రోడ్డుపై చెల్లాచెదురుగా కరెన్సీ నోట్లు.. తర్వాత ఏం జరిగిందంటే



**లక్నో:** ఒక రోడ్డుపై కరెన్సీ నోట్లు చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని కొందరు వ్యక్తులు గమనించారు. దీని గురించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆ రోడ్డుపై పడిన సుమారు రూ.4 లక్షల డబ్బును సేకరించారు. ఉత్తర ప్రదేశ్‌లోని షామ్లీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. శనివారం మీరట్-కర్నాల్ జాతీయ రహదారిలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి బ్యాగు నుంచి నోట్ల కట్టలు రోడ్డుపై పడ్డాయి. సుమారు అర కిలోమీటరు వరకు రూ.500, రూ. 200 నోట్లు చెల్లాచెదురుగా కనిపించాయి.

కాగా, దీనిని గమనించిన ఒక వ్యక్తి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. దీంతో పోలీసులు అక్కడకు చేరుకు న్నారు. రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న నోట్లను సేకరించారు. వాటిని లెక్కించగా రూ.4 లక్షలుగా తేలింది.

మరోవైపు కొన్ని నోట్ల కట్టలకు బ్యాంకు స్లిప్‌లు ఉన్నాయి. దీంతో ఆ డబ్బును బ్యాంక్ నుంచి డ్రా చేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. ఆ వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా అవి పడిపోయి ఉండవచ్చని అనుమానిస్తున్నారు.

అయితే డబ్బు పోగొట్టుకున్నట్లు ఎవరి నుంచి ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీస్ అధికారి తెలిపారు. ఆ డబ్బుకు సంబంధించిన వ్యక్తిని గుర్తించేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలి స్తున్నట్లు చెప్పారు.

అలాగే ఆ డబ్బు మూలాన్ని గుర్తించేందుకు సంబంధిత బ్యాంకును సంప్రదిస్తామని పోలీస్ అధికారి తెలిపారు. ఎవరైనా డబ్బు పోగొట్టు కుంటే ఆధారాలతో పోలీస్ స్టేషన్‌ను సంప్ర దించాలని కోరారు. దీనికి సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# మే 1 బుకింగ్స్ లో భారీ మార్పులు.. కొత్త రూల్స్ ఇవే..

**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితుల కారణంగా ప్రపంచ దేశాలతోపాటు భారత్ లోనూ చమురు, గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. యుద్ధం కారణంగా ఇరాన్ హార్ముజ్ జలసంధిని మూసివేసిన నేపథ్యంలో చమురు సరఫరాలో ఆలస్యం అవుతోంది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా ఎల్పీజీ సరఫరాకు ఎలాంటి ఆటంకం లేదని కేంద్ర ప్రభుత్వం తాజాగా పేర్కొంది. దేశవ్యాప్తంగా పెట్రోలియం ఉత్పత్తులు, ఎల్పీజీ సరఫరా సజావుగా సాగేలా ముందస్తు చర్యలు చేపట్టినట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. గృహ అవసరాలకు ఎల్పీజీ కంపెనీలకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రిత్వ శాఖ పేర్కొంది. అలాగే డిజిటల్ లావాదేవీల్లో భాగంగా ఆన్ లైన్ లో గ్యాస్ సిలిండర్ బుకింగ్స్ 99 శాతానికి చేరుకున్నాయని స్పష్టం చేసింది. ఓటీపీ ఆధారిత డెలివరీలు 94.5 శాతానికి చేరినట్లు పేర్కొంది. అంతేకాక పీఎన్‌జీ కనెక్షన్ల సంఖ్య దేశవ్యాప్తంగా సుమారు 8 లక్షలకు చేరినట్లు వివరించింది. ప్రస్తుతం దేశంలోని ఏ పంపిణీ కేంద్రంలోనూ సరఫరా నిలిచిపోలేదని అన్ని రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని స్పష్టం చేసింది.

మరోవైపు మే 1 నుంచి ఎల్పీజీ సిలిండర్ బుకింగ్ రూల్స్ లో మార్పులు రాబోతున్నట్లు స్పష్టం అవుతోంది. కొత్త రూల్స్ బుకింగ్స్ ప్రభావం చూపుతాయని తెలుస్తోంది. మే 1, 2026 నుంచి గ్యాస్ సిలిండర్ ధరల్లో మార్పులు రానున్నట్లు సమాచారం. అలాగే సిలిండర్ బుకింగ్స్ లోనూ మార్పులు రానున్నాయి. గ్యాస్ సిలిండర్ బుకింగ్స్ లో 25 రోజుల గ్యాప్ కచ్చితంగా ఉండేలా చూస్తున్నట్లు సమాచారం. అలాగే ఓటీపీ బేస్డ్ డెలివరీ వ్యవస్థను ఇకపై పర్మనెంట్ చేయనున్నారు. ఈ రూల్ ప్రకారం నమోదు చేసుకున్న మొబైల్ నెంబర్ కు ఓటీపీ వెళ్తుంది. ఓటీపీ చెబితేనే సిలిండర్ డెలివరీ అవుతుంది.

పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఇండియన్ చమురు కంపెనీలు అమెరికా నుంచి ఎల్పీజీని దిగుమతి చేసుకుంటున్నాయి. జూన్- జులై నాటికి డెలివరీ పూర్తి కానుంది. ప్రస్తుతం భారత్ కు 80 వేల టన్నుల ఎల్పీజీ రోజూ అవసరం



పడుతోంది. అయితే డొమెస్టిక్ ప్రొడక్షన్ మాత్రం రోజుకు 46వేల టన్నులు మాత్రమే ఉంది. అలాగే ఇటీవల ప్రభుత్వ చమురు, గ్యాస్ సంస్థలు కొత్త గ్యాస్ కనెక్షన్లు జారీ చేయడాన్ని తాత్కాలికంగా నిలిపివేసినట్లు తెలుస్తోంది. ఒక నెల రోజుల పాటు కొత్త గ్యాస్ కనెక్షన్స్ జారీ చేయకుండా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఇది తాత్కాలిక నిలిపివేత మాత్రమేనని ఒక్కసారి దేశంలో పరిస్థితులు సద్దుమణిగిన తర్వాత ఈ నిబంధనను తొలగిస్తామని అధికారులు పేర్కొన్నారు.

## "నీ గుట్టు అంతా నాకు తెలుసు": బుడ్డోడికి ఇషాన్ కిషన్ వార్నింగ్



ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా శనివారం జైపూర్ వేదికగా రాజస్థాన్ రాయల్స్, సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్ క్రికెట్ అభిమానులకు అసలైన వినోదాన్ని పంచింది. ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. సన్‌రైజర్స్ బౌలర్లపై విరుచుకుపడుతూ కేవలం 36 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన శతకాలలో ఒకటిగా తన పేరును లిఖించుకున్నాడు. మొత్తం 37 బంతుల్లో 103 పరుగులు చేసిన వైభవ్ ఇన్నింగ్స్ సాయంతో రాజస్థాన్ రాయల్స్ 228 పరుగుల భారీ స్కోరు సాధించింది.

అయితే ఇంతటి భారీ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ ఎంతో ఆత్మవిశ్వాసంతో ఛేదించింది. ఇషాన్ కిషన్ కేవలం 31 బంతుల్లో 74 పరుగులతో విధ్వంసం సృష్టించగా.. అభిషేక్ శర్మ (57) కూడా మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరి ధాటికి సన్‌రైజర్స్ 5 వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. మ్యాచ్ ముగిసిన తర్వాత ఇషాన్ కిషన్, వైభవ్ సూర్యవంశీ మధ్య ఓ ఆసక్తికరమైన సంభాషణ జరిగింది. చిన్న వాడైన వైభవ్ అద్భుత బ్యాటింగ్‌ను ఇషాన్ అభినందిస్తూనే.. సరదాగా అతడిని హెచ్చరించాడు.ఇషాన్ కిషన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. "వైభవ్ ఆడుతున్న తీరు చూస్తుంటే భయం వేసింది. అతను మరో రెండు ఓవర్లు క్రీజులో ఉండి ఉంటే స్కోరు 258కి చేరుకునేది. సాకిబ్ హుస్సేన్ అతడిని ఔట్ చేయడంతో మేము ఊపిరి పీల్చుకున్నాం. అతను బ్యాటింగ్ చేస్తున్న పిచ్చి వేగం గురించి మాట్లాడుతూ.. వచ్చేసారి మా జట్టుతో ఆడేటప్పుడు కొంచెం నెమ్మదిగా ఆడమని చెప్పాను. నీ రహస్యాలన్నీ, నీ ఇన్‌సైడ్ స్టోరీలన్నీ నాకు తెలుసు అని అతడిని సరదాగా ఆటపట్టించాను" అని జియో హాట్‌స్టార్‌తో జరిగిన చర్చలో వెల్లడించాడు.

ఇదే క్రమంలో ఇషాన్ కిషన్ తన టీమిండియా రీ-ఎంట్రీ గురించి కూడా మాట్లాడాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో జార్ఖండ్ తరఫున 500కు పైగా పరుగులు చేసి, మళ్లీ జాతీయ జట్టులోకి రావడం గురించి వి రిస్తూ.. జట్టులో చోటు కోల్పోయినప్పుడు ఏడవడం లేదా బాధపడటం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని అన్నాడు.

## వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ నుంచి ఔట్, అసలు కారణం..



సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ పై బిగ్ అప్డేట్. ఐపీఎల్ 2026లో వైభవ్ సూర్యవంశీ జోరు మామూలుగా లేదు. సన్ రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో కేవలం 36 బంతుల్లోనే సెంచరీ బాదాడు. 15 ఏళ్ల వయసులో రికార్డుల మోత మోగిస్తూ.. క్రికెట్ ఫ్యాన్స్ ప్రశంసలు అందుకుంటున్న వైభవ్ సూర్యవంశీ తీవ్రంగా గాయపడ్డాడు. టీం సిబ్బంది సహకారంతో మైదానం నుంచి బయటకు వెళ్లాల్సి వచ్చింది. ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ గాయం పైన బిగ్ అప్డేట్ వచ్చింది.సన్ రైజర్స్ తో జరిగిన మ్యాచ్ లో వైభవ్ సూర్యవంశీ మరో సెంచరీ నమోదు చేసాడు. ఐపీఎల్ హిస్టరీలో ఇది మూడో ఫాస్టెస్ట్ సెంచరీ. కానీ ఆ తర్వాత ఫీల్డింగ్ చేస్తూ వైభవ్ సూర్యవంశీ గాయ పడ్డాడు. తొడ కండరాలు పట్టేయడంతో నొప్పితో బాధపడ్డాడు.

సహాయక సిబ్బంది సహకారంతో మైదానం నుంచి బయటకు వెళ్లాడు. వైభవ్ ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ రేసులో ఉన్నాడు. జోఫ్రా ఆర్చర్ వేసిన ఓవర్ పిచ్ బంతిని ఇషాన్ కిషన్ కవర్స్ దిశగా భారీ షాట్ ఆడాడు. ఆ బంతిని అడ్డుకోవడానికి సర్కిల్ లోపల ఉన్న వైభవ్ సూర్యవంశీ వెనక్కి పరిగెత్తాడు. అయితే బంతిని వెంబడిస్తున్న క్రమంలో ఒక్కసారిగా అతనికి హామ్‌స్ట్రింగ్ పట్టేసింది. వెంటనే నడవలేక మైదానంలోనే కూలబడిపోయాడు.వైభవ్ ఇబ్బంది పడటం చూసి వెంటనే ఫిజియోలు మైదానంలోకి వచ్చి ప్రాథమిక చికిత్స అందించారు.

కానీ నొప్పి తీవ్రంగా ఉండటంతో అతను లేచి నడవలే కపోయాడు.

కనీసం అడుగు తీసి అడుగు వేయడానికి కూడా ఇబ్బంది పడటంతో, సపోర్ట్ స్టాఫ్ అతనిని భుజాల మీద మోసుకుంటూ మైదానం వెలుపలికి తీసుకెళ్లారు. సెంచరీ హీరో ఇలా వెళ్లడం ఎవరికీ నచ్చలేదు. కేవలం 15 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన వైభవ్..278 స్ట్రైక్ రేట్‌తో విధ్వంసం సృష్టించాడు.

రాజస్థాన్ రాయల్స్ ప్లే ఆఫ్స్ ఆశలు సజీవంగా ఉండాలంటే వైభవ్ సేవలు చాలా అవసరం. ఈ హామ్‌స్ట్రింగ్ గాయం తీవ్రమైనది అయితే.. వైభవ్ కనీసం 2-3 వారాల పాటు ఆటకు దూరం కావాల్సి ఉంటుందని చెబుతున్నారు.

## కొంపముంచిన జడేజా.. బుడ్డోడి శతకం వృథా



ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జోరు కొనసాగుతోంది. వరుసగా నాలుగో మ్యాచ్‌లో గెలుపొందింది. శనివారం జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన ఆరెంజ్ ఆర్మీ 5 వికెట్ల తేడాతో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. ఈ గెలుపుతో రాజస్థాన్ రాయల్స్ టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీ సెంచరీ వృథా అయ్యింది.

ఈ సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ రాజస్థాన్ రాయల్స్ ఓటమి పాలైంది. రవీంద్ర జడేజా ఘోర తప్పిదంతో పాటు లోయార్డర్ బ్యాటింగ్ వైఫల్యం రాజ స్థాన్ రాయల్స్ విజయవకాశాలను దెబ్బతీ సింది. చెలరేగిన ఇషాన్..229 పరుగుల భారీ లక్ష్యాన్ని సన్‌రైజర్స్ హైదరాబాద్ 18.3 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. ఇషాన్ కిషన్ (31 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లతో 74), అభిషేక్ శర్మ(29 బంతుల్లో 11 ఫోర్లు, సిక్స్‌తో 57) విధ్వంసకర హాఫ్ సెంచరీలతో చెలరేగగా.. నితీష్ కుమార్ రెడ్డి(18 బంతుల్లో 2 ఫోర్లు, 3 సిక్స్‌లతో 36), హెన్రీచ్ క్లాసెన్(24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 29) రాణించారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, బ్రిజేష్ శర్మ రెండేసి వికెట్లు తీయగా.. డొనోవన్ ఫెర్రీరా ఒక వికెట్ తీసాడు.అంతకుముందు రాజస్థాన్ రాయల్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 228 పరుగుల భారీ స్కోర్ చేసింది. వైభవ్ సూర్యవంశీ(37 బంతుల్లో 5 ఫోర్లు, 13 సిక్స్‌లతో 103)సెంచరీతో చెలరేగగా.. ధ్రువ్ జురెల్(35 బంతుల్లో 8 ఫోర్లు, సిక్స్‌తో 51) హాఫ్ సెంచరీతో రాణించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలర్లలో ఇషాన్ మలింగా(2/38) రెండు వికెట్లు తీయగా.. ప్యాట్ కమిన్స్, సాకిబ్ హుస్సేన్, నితీష్ కుమార్ రెడ్డి, ప్రఫుల్ హింగేలు తలో వికెట్ తీసారు.కొంపముంచిన జడేజా..229 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు శుభారంభం దక్క లేదు. తొలి ఓవర్‌లోనే ట్రావిస్ హెడ్ ఔట వ్వగా.. ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ జట్టును ఆదుకున్నారు. అయితే 30 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద తుషార్ పాండే బౌలింగ్‌లో అభిషేక్ శర్మ ఇచ్చిన సునాయస జడేజా వదిలేసాడు.

## అర్ధ శతకంతో మెరిసిన తమిళ తంబీ.. గుజరాత్‌కు నాలుగో విజయం..



పంతొమ్మిదో సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ హ్యాట్రిక్ ఓటమి తప్పించుకుంది. చెపాక్ స్టేడి యంలో రబడ (3-25) విజృంభణతో చెన్నై సూపర్ కింగ్స్ భారీ స్కోర్ కొట్టనివ్వని గుజ రాత్.. మోస్తరు లక్ష్యాన్ని అలవోకగా ఛేదిం చింది. ఓపెనర్లు సాయి సుదర్శన్(87), శుభ్‌మ న్ గిల్(33) శుభారంభంతో విజయానికి బాటలు వేయగా.. జోస్ బట్లర్(39 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. దాంతో 8 వికెట్ల తేడాతో గెలిచిన గుజరాత్ ఈ ఎడిషన్‌లో నాలుగో విజయం నమోదు చేసింది.

మాజీ ఛాంపియన్ గుజరాత్ టైటాన్స్ మళ్లీ గెలుపు బాట పట్టింది. ముంబై, ఆర్సీబీ చేతుల్లో చిత్తైన గుజరాత్ చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్‌ను దారుణంగా ఓడించింది. తొలు త సీఎస్కేను 158కే కట్టడి చేసిన గుజ రాత్.. మోస్తరు ఛేదనను గుజరాత్ ఓపెనర్లు సాయి సుదర్శన్(87), శుభ్‌మన్ గిల్(33)లు దూకుడగా ఆరంభించారు. వీరిద్దరి జోరుతో గుజరాత్ పవర్ ప్లేలో 55 రన్స్ కొట్టింది. కానీ నూర్ అహ్మద్ ఓవర్లో గిల్‌ను శాంసన్ స్టంపౌట్ చేయగా తొలి వికెట్ పడింది. అనంతరం జోస్ బట్లర్(39 నాటౌట్), సుదర్శన్ జోరు కొనసాగించారు.లోకల్ బాయ్ సుదర్శన్ తన స్టయిల్ ఆటతో అర్ధ శతకం బాదేసి గుజరాత్ గెలుపు ఖాయం చేశాడు. బట్లర్ అండగా తమిళ తంబీ చెలరేగడంతో చెన్నై బౌలర్లు వికెట్ తీయలేక అపసోపాలు పడ్డారు. నూర్ ఓవర్లో స్ట్రెయిట్ సిక్సర్ బాదిన సుదర్శన్ .. గుర్జప్‌నీత్ వేసిన 16వ ఓవర్లో రెండు సిక్సర్లు బాదాడు. విజయానికి ఐదు పరుగుల దూరంలో అకీల్ హొసేన్ ఓవర్లో సుదర్శన్ ఔటైనా.. సిక్సర్‌తో లాంఛనం ముగించిన బట్లర్ 8 వికెట్ల విజ యాన్ని కట్టబెట్టాడు.చెన్నైని ఆదుకున్న గైక్వాడ్పంతొమ్మిదో సీజన్‌లో విఫలమవుతున్న రుతురాజ్ గైక్వాడ్(74 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఆదుకున్నాడు. చిదంబరం స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ రబడ(3-25) ధాటికి పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన చెన్నైని గైక్వాడ్ గట్టెక్కించాడు.రబడ, సిరాజ్ ధాటికి 37 కే నాలుగు వికెట్లు పడినా.. శివం దూబే(22), కార్తిక్ శర్మ(15), జేమీ ఓవర్టన్(18)లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఆఖరి ఓవర్లో సిక్స్, రెండు ఫోర్లతో సీఎస్కేకు పోరాడగలిగే స్కోరందించాడు గైక్వాడ్.

## సఫారీలను హడలెత్తించిన దీప్తి.. నాలుగో టీ20లో భారత్‌దే విజయం..!

దక్షిణాఫ్రికా గడ్డపై పొట్టి సిరీస్‌లో భారత మహిళల జట్టు ఎట్టకేలకు బోణీ కొట్టింది. హ్యాట్రిక్ ఓటములతో ట్రోఫీ సమర్పించుకున్న టీమిండియా.. నాలుగో టీ20లో ఆతిథ్య జట్టుకు షాకిచ్చింది. దీప్తి శర్మ(36 నాటౌట్, 5-19) ఆల్‌రౌండ్ షోకు జెమీమా రోడ్రిగ్స్(43) కీలక ఇన్నింగ్స్ తోడవ్వగా సఫారీలపై 14 పరుగుల తేడాతో గెలుపొంది పరువు కాపాడుకుంది. ఈ విజయంతో ఐదు టీ20ల సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ సేన వైట్‌వాష్ తప్పించుకుంది.

పొట్టి ప్రపంచకప్ సన్నాహక సిరీస్‌లో భారత మహిళల జట్టు తొలి విజయంతో మురిసింది. దక్షిణాఫ్రికా గడ్డపై పొట్టి సిరీస్ కోల్పోయిన టీమిండియా ది వాండర్స్ స్టేడియంలో పంజా విసిరింది. తొలుత జెమీమా రోడ్రిగ్స్(43), దీప్తి శర్మ(36 నాటౌట్), రిచా ఘోష్(34 నాటౌట్)ల మెరుపులతో భారీ స్కోర్ కొట్టిన టీమిండియా.. అనంతరం దక్షిణాఫ్రికాను 171కే కట్టడి చేసింది. బ్యాటుతో రాణించిన దీప్తి బంతితోనూ చెలరేగుతూ ఐదు వికెట్ల ప్రదర్శన చేసింది.



ఫామ్‌లో ఉన్న లారా వొల్వార్డ్(18)ను ఔట్ చేసి క్రాంతి గౌడ్ బ్రేకివ్వగా.. దీప్తి శర్మ తిప్పేయడంతో సఫారీ మిడిలార్డర్ పెవిలియన్ బాట పట్టింది. తంజిబ్ బ్రిట్స్(30) దూకుడుకు చరణి చెక్ పెట్టింది. డేంజరస్ సునే లుస్(40), అనెరీ డెర్క్‌సెన్(9), రెనెకే(21) అయబొంగ ఖాకా(1), సెఖుఖునే(4)లను ఔట్ చేసిన దీప్తి తొలిసారి టీ20ల్లో ఐదు వికెట్లు పడగొట్టింది. దాంతో, 14 పరుగుల తేడాతో గెలుపొందిన భారత్ పరాజయాలకు ముగింపు పలికింది. ఇరుజట్ల మధ్య ఐదో మ్యాచ్ సోమవారం బెనోనిలోని విల్లోమూరే పార్క్‌లో జరుగనుంది.

## చెన్నైని ఆదుకున్న గైక్వాడ్.. నాలుగో విజయం ఎవరిదో..!

పంతొమ్మిదో సీజన్‌లో విఫలమవుతున్న రుతురాజ్ గైక్వాడ్(74 నాటౌట్) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఆదుకున్నాడు. చిదంబరం స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ పేసర్ రబడ(3-25) ధాటికి పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయిన చెన్నైని గైక్వాడ్ గట్టెక్కించాడు. 37 కే నాలుగు వికెట్లు పడినా.. శివం దూబే(22), కార్తిక్ శర్మ(15), జేమీ ఓవర్టన్(18)లతో కీలక భాగస్వామ్యాలు నెలకొల్పాడు. ఆఖరి ఓవర్లో సిక్స్, రెండు ఫోర్లతో సీఎస్కేకు పోరాడగలిగే స్కోరం దించా డు.సొంత మైదానంలో దంచేస్తాం నుకుంటే చెన్నై సూపర్ కింగ్ హిట్టర్లలు వరసగా పెవిలియన్‌కు క్యూ కట్టారు. టాస్ ఓడిన జట్టు కు శుభారంభం ఇస్తారనుకుంటే పేసర్ రబడ (3-25) ధాటికి గత మ్యాచ్ శతక వీరుడు సం జూ శాంసన్(11) ఔటవ్వగా.. కొత్త కుర్రాడు ఉర్విల్ పటేల్(4)ను సైతం రబడ వెనక్కి పంపాడు. ఫామ్‌లో ఉన్న సర్ఫరాజ్ ఖాన్(0)ను సిరాజ్ .. డేంజరస్ డెవాల్డ్ బ్రెవిస్(2)ను మానవ్ సుతార్ పెవిలియన్ చేర్చారు. అంతే.. మైదానంలో నిశబ్దం ఆవహించింది. చూస్తుం డగానే నాలుగు




వికెట్లు పడిన వేళ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(74 నాటౌట్), శివం దూబే(22)లు ఆచితూచి ఆడారు. హాఫ్ సెంచరీ భాగస్వామ్యంగుజరాత్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో గైక్వాడ్, దూబేలు పెద్ద షాట్లకు యత్నించలేదు. ఒక్క బౌండరీ రాకపోవడంతో నెట్‌రన్‌రేటు నాలుగు లోపే ఉంది. అయితే.. హోలర్డ్ వేసిన 12వ ఓవర్ చివరి బంతికి దూబే బౌండరీతో స్కోర్ యాభై దాటింది. ఆ తర్వాత అర్షద్ ఓవర్లో గేర్ మార్చిన గైక్వాడ్ రెండు సిక్సర్లతో ఊపు తెచ్చా డు. రషీద్ ఓవర్లో దూబే 4, 6 గైక్వాడ్ బౌం డరీతో 21 రన్స్ పిండుఉకన్నారు.

అయితే.. అర్షద్ సూపర్ డెలివరీకి దూబే ఆఫ్ స్టంప్ ఎగిరిపోవడంతో తెరపడింది.

## వైభవ్ ఆట నచ్చింది.. ఇప్పుడు అతడే నా ఫేవరెట్ ప్లేయర్..

ఐపీఎల్లో రెండో శతకంతో రికార్డు నెలకొల్పిన వైభవ్ సూర్యవరి అభిమానులు పెరిగిపో తున్నారు. తొలి బంతి నుంచే విరుచుకుపడే ఈ హిట్టర్ ఆటకు ఫిదా అవుతున్న దిగ్గజాలు 'వారెవ్వా .. ఏమన్న ఆడుతున్నాడా' అని ప్రశంసలు కురిపిస్తున్నారు. తన దూకుడైన ఆటతో ప్రత్యర్థి జట్టు ఆటగాళ్ల మనసులు గెలుచ కుంటున్న వైభవ్‌కు సన్‌రైజర్స్ హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ సైతం అభిమానిగా మా రాడు. శనివారం జైపూర్ 36 బంతుల్లోనే శతకం బాదిన ఈ చిచ్చరపిడుగు ఆటపై కమిన్స్ ప్రశం సలు కురిపించాడు.పంతొమ్మిదో సీజన్‌లో విధ్వంసక ఆటతో ప్రపంచ స్థాయి బౌలర్ల గుండెల్లో రైళ్లు పరుగెత్తిస్తున్న వైభవ్ సూర్యవంశీ రికార్డుల మోత మోగిస్తున్నాడు. దూకుడే మంత్రగా ఆడుతూ రాజస్థాన్ రాయల్స్‌కు మెంపు ఆరంభాలిస్తున్న ఈ కుర్రాడి ఆటకు తాను వీరాభిమానినిఇ అయ్యానంటున్నాడు కమిన్స్. జైపూర్‌లో వైభవ్ కళ్లారా చూసిన ప్యాటీ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ నా కొత్త ఫేవరెట్ ప్లేయర్ వైభవ్ అని పేర్కొన్నాడు.'వైభవ్ నా కొత్త ఫేవరెట్ క్రికెటర్. అతడు బంతిని బలంగా కొడుతున్నాడు. అతడి ఆట చూడడం చాలా అద్భుతంగా అనిపించింది. బౌలర్లు సరైన లైన్ అండ్ లెంగ్త్‌లో బౌలింగ్ చేయాలి. బౌలింగ్ లయ తప్పితే బంతి ఎక్కడికో వెళ్తుంది. వైభవ్ ఆట నన్ను ఆకట్టుకుంది. అతడు కెరీర్‌ను చాలా




గొప్పగా మొదలెట్టాడు. వైభవ్ ఆడే విధానం నాకు చాలా నచ్చింది. అతడు మ్యాచ్‌ను చేతుల్లోంచి లాగేసుకుంటాడు' అని కమిన్స్ వైభవ్‌పై ప్రశంసలు కురిపించాడు.

వైభవ్ సెంచరీ వృథాపంతొమ్మిదో సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జోరు చూపిస్తోంది. ఉప్పల్‌లో హ్యాట్రిక్ విజయాలకు కొనసాగింపుగా జైపూర్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తు చేసింది. వైభవ్ పిడుగల్లే విరుచుకుపడ్డారు.

## ఆటుపోట్ల మార్కెట్లో పెట్టుబడి వ్యూహాలు ఎలా

కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27)లోనూ దేశీయ స్టాక్ మార్కెట్ ఊగిసలాడుతోంది. ఈ ఊగిసలాటతో గత రెండేళ్లుగా రేసుగుర్రాల్లా పరుగెత్తిన సూచీలు ఇప్పుడు తీవ్ర ఆటుపోట్లు ఎదు ర్కొంటున్నాయి. ఈ ప్రభావం ఈక్విటీ మార్కెట్లతో పాటు ఇతర పెట్టుబడుల మార్కెట్లపైనా కనిపిస్తోంది. అమెరికా-ఇరాన్ యుద్ధంతో ఇది మరింత తీవ్రమైంది. అయితే కొన్ని పెట్టుబడుల వ్యూహాల ద్వారా మదుప రులు ఈ ఆటుపోట్ల నుంచి బయటపడవచ్చు. అవేమిటంటే..లక్ష్యాలు సరిదిద్దుకోవడంచాలా మంది మదుపరులు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానికే కట్టుబడి ఉంటారు. పెట్టుబడుల మారెట్లో ఇది సరైన వ్యూహం కాదు. మారుతున్న మార్కెట్ పరిస్థితులు, ఆదాయాలు, వ్యక్తిగత బాధ్యతలకు అనుగుణంగా ఈ లక్ష్యాలనూ ఎప్పటికప్పుడు సమీక్షించుకుని సరిదిద్దుకోవాలి. ఇందుకు ఈ ఆర్థిక సంవత్సరం సరైన సమయం. ఉదాహరణకు మీ ఆర్థిక లక్ష్యం రెండేళ్ల దూరంలో ఉందనుకుందాం. ప్రస్తుత ఆటుపోట్ల నేపథ్యంలో ఈక్విటీలో భారీ పెట్టుబడులు ఏ మాత్రం సరైంది కాదు. అదే రిటైర్మెంట్ వంటి దీర్ఘకాలిక లక్ష్యాలైతే, ప్రస్తుత ఆటుపోట్లలో మంచి కంపెనీల షేర్లు కొనుగోలు చేయడం మంచిది. ఇది సంపద సృష్టికి దోహదం చేస్తుంది. అంటే సమయం, సంద ర్భాన్ని బట్టి ఎప్పటికప్పుడు పెట్టుబడుల లక్ష్యానికి అనుగుణంగా పెట్టుబడుల వ్యూహం మార్చుకోవాలి.పెట్టుబడుల కేటాయింపుఆర్థిక లక్ష్యాల సాధనలో పెట్టుబడుల కేటాయింపుదీ కీలక పాత్ర. ప్రస్తుత పరిస్థితుల్లో ఏ ఒక్క ఆస్తులపైనా ముఖ్యంగా ఈక్విటీ మార్కెట్లో అధిక పెట్టుబడులు ఏ మాత్రం మంచిది కాదు. అమెరికా-ఇరాన్ యుద్ధం నేపథ్యంలో ఈ



సంవత్సరం మార్కెట్లు ఎప్పుడు ఏ మలుపు తీసుకుంటాయో తెలియని స్థితి. దీన్ని దృష్టిలో ఉంచుకుని మదుపరులు తమ పెట్టుబడులను ఒకే ఆస్తుల్లో మదుపు చేయకుండా ఈక్విటీ, రుణ పత్రాలు, బులియన్ వంటి ఆస్తుల్లోనూ పెట్టడం మంచిది. దీనివల్ల ఒక పెట్టుబడి నిరాశ పరిచినా.. ఇంకో పెట్టుబడి ఆదుకుంటుంది. దీంతో పెట్టుబడుల 'అసలు'కూ పెద్దగా ఢోకా ఉండదు.ఉదాహరణకు ఈక్విటీ మార్కెట్లు తీవ్ర ఆటుపోట్లకు లోనవుతున్నప్పుడు రుణ పత్రాల మార్కెట్ స్థిరమైన రాబడులు అందిస్తుంది. అదే అంతర్జాతీయ ఆటుపోట్లు ఎదురైతే బంగారం, వెండిలో పెట్టుబడులు 'అసలు'కు శ్రీరామ రక్ష. ఇలా చేయడం వల్ల దీర్ఘ కాలిక పెట్టుబడి లక్ష్యాలూ నెరవేరతాయి.

# అంజలికి కథ చెప్పేందుకు వెళ్లిన విశాల్.. 'మకుటం' కాన్సెప్ట్



తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విశాల్. ఈ టాలెంటెడ్ యాక్టర్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న చిత్రం 'మకుటం'. ప్రతిష్టాత్మక సూపర్‌గుడ్ ఫిల్మ్స్ పతాకంపై ఆర్.బి.చౌదరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సంస్థ నుంచి వస్తున్న 99వ సినిమా కావడం విశేషం. ఈ మూవీలో దుషార విజయన్, అంజలి ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. తంబి రామయ్య, ఐర్టె తదితరులు ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.తాజాగా అంజలి, విశాల్ ఓ కాన్సెప్ట్ వీడియోతో ప్రేక్షకుల ముందుకొచ్చారు. డైరెక్టర్ అయిన విశాల్ అంజలి దగ్గరకి కథ చెప్పేందుకు వెళ్తాడు. ఇక కథ చెప్పండి డైరెక్టర్ గారు అని అంజలి అంటారు. ఒక అందమైన గ్రామం అని విశాల్ మొదలు పెట్టగానే.. అది ప్రొడక్షన్ వాళ్లు చూసుకుంటారు కదా.. ముందు మీరు కథ చెప్పండి అంటూ కౌంటర్ వేస్తుంది అంజలి. విశాల్ కథ చెబుతూ ఉంటే మధ్యమధ్యలో సైటైర్స్ వేస్తూ.. మేనేజర్ మంచి కథ అని చెప్పారే.. అసలు మీ వద్ద కథ ఉందా..? అని అడగడంతో విశాల్ పారిపోతాడు. రేపు వచ్చి మరో కథ చెబుదామని వెళ్లిపోయే కాన్సెప్ట్ వీడియో ఆసక్తికరంగా సాగుతూ మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది.మకుటం చిత్రానికి జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. విశాల్ దర్శకత్వ బాధ్యతలతోపాటు స్క్రీన్‌ప్లే కూడా చూసుకోనున్నాడు. విశాల్, అంజలి కాంబినేషన్‌కు సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. మరి ఈ ఇద్దరు ఎలాంటి స్టోరీతో రాబోతున్నారన్నది చూడాలి. ఇందులో నెవ్వర్ బిఫోర్ నెవ్వర్ ఆఫ్టర్ అనేలా క్లైమాక్స్ ఉండబోతుందని.. ఓవైపు దర్శకునిగా, మరోవైపు నటుడిగా విశాల్ విశ్వరూపం చూపించడం ఖాయమని మేకర్స్ చెబుతున్నారు.

## ఐదు బ్రేకప్స్, వన్ సైడ్ లవ్ స్టోరీ ... బిగ్ బాస్ ఫేం అర్జున్ కళ్యాణ్ ఎమోషనల్ కామెంట్స్



సినిమాలతో కెరీర్ ప్రారంభించి, సీరియల్స్ ద్వారా మంచి గుర్తింపు తెచ్చుకున్న అర్జున్ కళ్యాణ్, రియాలిటీ షో 'బిగ్ బాస్ సీజన్ 6'లో పాల్గొని మరింత పాపులారిటీ సంపాదించాడు. ప్రస్తుతం పలు టీవీ కార్యక్రమాలు, వెబ్ సిరీస్‌ల తో బిజీగా ఉన్న ఆయన తాజాగా ఇచ్చిన ఇంట ర్వ్యూలో తన వ్యక్తిగత జీవితానికి సంబం ధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. అర్జున్ కళ్యాణ్ మాట్లాడుతూ... ఇప్పటివరకు తన జీవితంలో ఐదు బ్రేకప్స్ జరిగాయని వెల్లడించారు. వాటిలో ఒకటి మాత్రమే పరస్పర అంగీకారంతో జరిగిన బ్రేకప్ కాగా, మిగిలినవి ఎక్కువగా వన్ సైడ్ లవ్ స్టోరీలేనని చెప్పారు. చదువుకునే రోజుల్లో కొంతమంది తనకు ప్రపోజ్ చేసినా, తాను మాత్రం సీరియస్‌గా ప్రేమించిన ఒక అమ్మాయికి తన ప్రేమను వ్యక్తం చేసినప్పటికీ, ఆమె నుంచి అంగీకారం రాలేదని తెలిపారు.ఆ ప్రేమ ఘటనకు చాలా కాలం అయిందని, ఇప్పుడు ఆ భావాలు తగ్గిపో యినా... అప్పట్లో జరిగిన సంఘటన తనకు హార్ట్ బ్రేక్ లా అనిపించిందని చెప్పారు. ఇప్పటికీ ఎక్కడో ఒకచోట ఆ వ్యక్తి గుర్తుకు వస్తుందని, అయితే గతంలో ఉన్న భావోద్వేగం ఇప్పుడు లేదని పేర్కొన్నారు. అంతేకాకుండా, ప్రేమపై తన అభిప్రాయాన్ని కూడా ఆయన పంచుకున్నారు. తాను ప్రేమించే అమ్మాయి తనకే వచ్చి ప్రపోజ్ చేయాలని ఒక కల ఉందని, కానీ అది జరగదని భావిసు_న్నాన న్నారు. ప్రస్తుతం నిజాయితీతో ఉన్న ప్రేమ ఎక్కువగా నిలవడం లేదని, మంచి మనసుతో ఉండే అబ్బాయిలను కొందరు అభిప్రాయపడ్డారు.

## సర్కార్ సీజన్ 6'లో సందడే సందడి... మల్లారెడ్డి స్పెషల్ ఎంట్రీతో హైప్




ప్రముఖ ఓటీటీ వేదిక ఆహా ప్రత్యేక కంటెంట్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ముందుకు సాగుతోంది. సూపర్ హిట్ సినిమాలు, ఆసక్తికర వెబ్ సిరీస్‌లతో పాటు వినోదాత్మక గేమ్ షోలతో అభిమానులను కట్టిపడేస్తోంది. ప్రస్తుతం ఆహాలో ప్రసారమవుతున్న 'సర్కార్ సీజన్ 6' మంచి విజయాన్ని అందుకుని దూసు కుపోతోంది.ఈ గేమ్ షోకు సుడిగాలి సుధీర్ హోస్ట్‌గా వ్యవహరిస్తున్నారు. తన కామెడీ టైమింగ్, చమత్కారాలతో ప్రేక్షకులను అలరిస్తూ షోను మరింత రంజుగా మార్చు తున్నారు. ఇదివరకు తొలి మూడు సీజన్లకు ప్రదీప్ మాచిరాజు హోస్ట్‌గా ఉండగా, నాలుగో సీజన్ నుంచి సుధీర్ ఎంట్రీ ఇవ్వడంతో షో మరింత పాపులర్ అయింది.'ఈసారి అంతకు మించి' అనే ట్యాగ్‌తో సాగు తున్న సీజన్ 6లో ఇప్పటికే పలువురు ప్రముఖులు పాల్గొని ప్రేక్షకులను ఎంటర్టైన్ చేశారు. ఇప్పుడు పదో ఎపిసోడ్ కోసం విడుదలైన తాజా ప్రోమో మరింత ఆసక్తిని పెంచుతోంది. ఈ ఎపిసోడ్‌లో ప్రత్యేకంగా నలుగురు ప్రముఖులు గెస్ట్‌లుగా హాజరుకానున్నారు. కమెడియన్ అలీ, బిగ్ బాస్ ఫేమ్ విష్ణుప్రియ, నటుడు శివాజీ ఈ ఎపిసోడ్‌లో పాల్గొననున్నారు. వీరితో పాటు స్పెషల్ గెస్ట్‌గా ఎమ్మెల్యే మల్లారెడ్డి హాజరయ్యారు. ఎప్పుడూ తనదైన స్టైల్, నిలవనున్నారు.

## టబు మేనల్లుడు ఫతే రంధవా హీరోగా ఎంట్రీ... దారా సింగ్ బయోపిక్‌తో అరంగేట్రం



భారతీయ చలనచిత్ర రంగంలో తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన సీనియర్ నటి టబు ఇప్పుడు తన కుటుంబం నుంచి మరో నట వారసుడిని పరిచయం చేయడానికి సిద్ధమవుతున్నారని సమాచారం. ఆమె సోదరి, ఒకప్పటి ప్రముఖ నటి ఫరా నాజ్ కుమారుడు ఫతే రంధవా త్వరలోనే హీరోగా అరంగేట్రం చేయబోతున్నట్లు బాలీవుడ్ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇటీవల సోషల్ మీడియాలో టబు, ఫతే కలిసి దిగిన సెల్ఫీలు వైరల్‌గా మారాయి. ఈ ఫోటోల్లో వారి మధ్య ఉన్న అనుబంధం స్పష్టంగా కనిపించడంతో పాటు, ఫతే లుక్స్ కూడా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి.ఫతే రంధవా మరెవరో కాదు... ప్రముఖ నటి ఫరా నాజ్, సీనియర్ నటుడు విందు దారా సింగ్ కుమారుడు. అంటే లెజెండరీ నటుడు, రెజ్లర్ దారా సింగ్ మనవడు కూడా. గత కొంతకాలంగా నటనలో శిక్షణ తీసుకుంటున్న ఫతే, తన తాత దారా సింగ్ జీవితకథ ఆధారంగా తెరకెక్కే బయోపిక్ ద్వారా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టనున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్ విషయంలో టబు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. తన మేనల్లుడు కెరీర్ కోసం సరైన కథలు, దర్శకులను ఎంపిక చేసే పనిలో ఉన్నారట. ఇప్పటికే ఫతే ప్రముఖ నిర్మాణ సంస్థల వద్ద సహాయ దర్శకుడిగా పని చేసి సినీ రంగంలోని మెళకువలు నేర్చుకున్నట్లు టాక్ వినిపిస్తోంది.కథలు టబు, ఫరా నాజ్ సోదరీమణులు హైదరాబాద్‌కు చెందినవారే. టబు అసలు పేరు తబస్సుమ్ ఫాతిమా హష్మీ. హైదరాబాద్‌లో చదువుకున్న ఆమె తర్వాత ముంబైకి వెళ్లి సినీ ప్రయాణాన్ని కొనసాగించారు. మరోవైపు 1980లలో బాలీవుడ్‌లో టాప్ హీరోయిన్‌గా వెలిగిన ఫరా నాజ్,

తర్వాత కుటుంబ జీవితానికి ప్రాధాన్యం ఇచ్చారు. ప్రస్తుతం ఫరా నాజ్ తన కుమారుడు ఫతేతో కలిసి ముంబైలో నివసిస్తున్నారు. తన కుమారుడు మంచి నటుడిగా ఎదగాలని ఆమె ఆశిస్తుండగా, ఫతే కూడా తన కుటుంబ వారసత్వాన్ని కొనసాగిస్తూ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు సంపాదించాలని కృషి చేస్తున్నాడు. టబు అనుభవం, పరిచయాలు ఫతే కెరీర్‌కు పెద్దగా ఉపయోగపడతాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి టబు మేనల్లుడు ఫతే రంధవా వెండితెర అరంగేట్రంపై ఆసక్తి పెరుగుతోంది

# 'ది కేరళ స్టోరీ 2' ఓటీటీ రిలీజ్ ముందుకు... కొత్త తేదీ ప్రకటించిన జీ5


బాలీవుడ్‌లో ఇటీవల చర్చనీయాంశంగా మారిన చిత్రాల్లో 'ది కేరళ స్టోరీ 2' ఒకటి. గతంలో వచ్చిన 'ది కేరళ స్టోరీ' చిత్రం భారీ సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. సున్నితమైన అంశాన్ని ప్రాధాన్యంగా తీసుకుని తెరకెక్కిన ఆ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. ఇప్పుడు అదే కథకు కొనసాగింపుగా దర్శకుడు కామాఖ్యా నారాయణ్ సింగ్ 'ది కేరళ స్టోరీ 2'ను మరింత లోతుగా, కొత్త కోణంలో తెరకెక్కించారు. అయితే ఈ సీక్వెల్‌కు బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయి స్పందన మాత్రం రాలేదు. ఇదిలా ఉండగా, ఈ సినిమా ఓటీటీ విడుదలపై తాజా అప్డేట్ వచ్చింది. ప్రముఖ వేదిక జీ5 మొదట ఈ చిత్రాన్ని మే 8న స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించింది. కానీ తాజాగా విడుదల తేదీని మార్చి, ఒక వారం ముందుకు జరిపింది. దీంతో ఇప్పుడు ఈ చిత్రం మే 1 నుంచే ప్రేక్షకులకు అందుబాటులోకి రానుంది.

ఈ నిర్ణయం సినిమాను ఓటీటీలో చూడాలని ఎదురు చూస్తున్న ప్రేక్షకులకు గుడ్ న్యూస్‌గా మారింది. థియేటర్లలో మిస్సయినవారికి ఇది మంచి అవకాశం అని చెప్పవచ్చు.ఈ చిత్రంలో అదితి భార్య, ఉల్కా గుప్తా, ఐశ్వర్య ఓజా ప్రధాన పాత్రల్లో నటించారు. సన్ షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై విపుల్ షా ఈ సినిమాను నిర్మించారు. థియేటర్లలో ఆశించిన ఫలితం అందుకోలేకపోయిన 'ది కేరళ స్టోరీ 2' ఓటీటీ




వేదికపై ఎలాంటి స్పందన దక్కించుకుంటుందో చూడాలి.ఈ చిత్రంలో గ్లామర్‌కు కంటే నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలు కావడంతో నటీనటులు తమ పాత్రలను ఎంతో నిబద్ధతతో పోషించారు. ప్రతి పాత్రలోని భావోద్వేగాలు, సంఘర్షణలను ప్రేక్షకులకు బలంగా చేరేలా వారు నటనను ప్రదర్శించారు. ప్రముఖ నిర్మాత విపుల్ షా తన సన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మించారు. కథకు తగినట్టుగా నిర్మాణ విలువలు మెరుగ్గా కనిపిస్తాయి. వివాదాలను పక్కన పెడితే, సమాజంలో జరుగుతున్న కొన్ని అంశాలను వెలుగులోకి తీసుకురావాలనే ప్రయత్నం చిత్ర బృందం నుంచి స్పష్టంగా కనిపిస్తుంది.

## తమిళ బిగ్ బాస్ విన్నర్ టాలీవుడ్ ఎంట్రీ.. 'గాడ్స్ అండ్ సోల్జర్స్' టీం క్రేజీ న్యూస్..



దర్శకుడు, సినిమాటోగ్రాఫర్ విజయ్ మిల్టన్ డైరెక్షన్‌లో వస్తోన్న చిత్రం 'గాడ్స్ అండ్ సోల్జర్స్' తమిళ, తెలుగు భాషల్లో వస్తోన్న చిత్రం . ఇప్పటికే విడుదల చేసిన మాస్ అండ్ ఎమోషన్స్, యాక్షన్ అంశాలతో ట్రైజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీతో బిగ్ బాస్ (తమిళం )విన్నర్ ఆరి అర్జునన్ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తుండటం విశేషం.ఇందులో ఆరి అర్జునన్ పోలీస్ పాత్రలో కనిపించనున్నాడు. ఇందులో నిజాయితీ, ముక్కుసూటితో వ్యవహరించే పోలీస్ ఆఫీసర్‌గా ఆరిఅర్జునన్ కనిపించబో తున్నాడట. ఈ సినిమాతో రాజ్‌తరున్ కోలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. భరత్, సునీల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అమ్ము అభిరామి హీరోయిన్‌గా నటిస్తోంది.దర్శకుడు విజయ్ మెల్టన్ మాట్లాడుతూ.. మా ట్రైజర్‌ను విడుదల చేసి మాకు ప్రోత్సాహం అందించిన దర్శకుడు హరీష్ శంకర్‌కు ధన్యవాదాలు. భారీ స్థాయిలో, భావోద్వేగాల నేపథ్యంతో తెరకెక్కుతున్న ఈ చిత్రం, వాస్తవిక కథనంతో పాటు వాణిజ్య అంశాలను మేళవించిన సినిమాటిక్ అనుభూతిని ప్రేక్షకు లకు అందించనుంది. ఈ చిత్రంలో మంచి టాలెంటెడ్ నటీనటులు సరికొత్త అవతారంలో కనిపంచబోతున్నారన్నారని ఇప్పటికే డైరెక్టర్ విజయ్ మిల్టన్ క్లారిటీ ఇచ్చేశారు. స్వతంత్ర సంగీత కళాకారుడు వేధన్ కూడా కీ రోల్‌లో నటిస్తున్నాడని కూడా చెప్పాడు. రఫ్ నోట్ ప్రొడక్షన్ జరుపుకుంటోంది.

## ధనుష్ 'కర'లో హీరోయిన్ ఎంపికపై ట్విస్ట్... ఫస్ట్ ఛాయిస్ మమితా కాదట, మరి ఎవరు?



కోలీవుడ్ స్టార్ ధనుష్, మలయాళ బ్యూటీ మమితా బైజు ప్రధాన పాత్రల్లో నటించిన తాజా యాక్షన్ ఎంటర్టైనర్ 'కర' విడుదలకు సిద్ధమవుతోంది. విఘ్నేష్ రాజా దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో ధనుష్, మమితా భార్యాభర్తలుగా కనిపించనున్నారు. ఈ నెల 30న తమిళంతో పాటు తెలుగులోనూ ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది.అయితే ఈ సినిమాలో హీరోయిన్‌గా మొదట ఎంపిక మమితా కాదని దర్శకుడు విఘ్నేష్ రాజా తాజా ఇంటర్వ్యూలో వెల్లడించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం... ఈ పాత్ర కోసం మొదట చైత్ర జె ఆచార్‌ను ఎంపిక చేసి లుక్ టెస్ట్ కూడా చేశారు. అయితే ఆమె ఇప్పటికే నటించిన 'మై లార్డ్' సినిమాలో కూడా ఇలాంటి గెటప్ ఉండటంతో, రెండు చిత్రాల్లో ఒకే తరహా పాత్రగా కనిపిస్తుందని భావించి మార్పు చేసినట్లు తెలిపారు.ఆ తర్వాత మమితా బైజును సంప్రదించామని, ఆమె ఇప్పటివరకు చేసిన పాత్రలకు భిన్నంగా 'కర'లోని పాత్ర ఉండటంతో మొదట అంగీకరిస్తుందో లేదో అనుమానం కలిగిందని చెప్పారు.

కానీ కథ విన్న వెంటనే ఆమె ఒప్పుకోవడం ఆశ్చర్యం కలిగించిందని దర్శకుడు వెల్లడించారు. ఇదిలా ఉండగా, తమిళ సినిమాల్లో అవకాశాల కోసం మలయాళ నటీమణులను ఎంపిక చేస్తున్నారన్న విమర్శలపై మమితా బైజు స్పందించారు. ఒక నటిగా కొత్త పాత్రలు చేయడం తన బాధ్యత అని, దర్శకుడు తన పాత్రకు సరిపో తామనుకుంటే అవకాశం ఇస్తారని పేర్కొన్నారు. ఆ అవకాశాన్ని తన ప్రతిభతో తెలిపారు.

# 'మైసా' కోసం రష్మిక యాక్షన్ అవతారం... గిరిజన పాత్రతో కొత్త సవాల్

కన్నడ బ్యూటీగా సినీ ప్రయాణం ప్రారంభించిన రష్మిక మందన్న, 'ఛలో' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమై తొలి చిత్రంతోనే మంచి గుర్తింపు పొందింది. అనంతరం 'గీతా గోవిందం', 'సరిలేరు నీకెవ్వరు' వంటి హిట్ చిత్రాలతో తన స్థాయిని మరింత పెంచుకుంది. 'పుష్ప' సినిమాలో శ్రీవల్లిగా నటించి దేశవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకుంది. తర్వాత వరుసగా భారీ ప్రాజెక్టులతో ముందుకు సాగిన రష్మిక, తక్కువ కాలంలోనే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాలు అందుకుని అగ్ర కథానాయికగా నిలిచింది. వ్యక్తిగత జీవితంలో కూడా కొత్త అధ్యాయం ప్రారంభించిన ఆమె, విజయ్ దేవరకొండతో వివాహం అనంతరం కూడా సినిమాలతో బిజీగా కొనసాగుతోంది.

ప్రస్తుతం ఒకవైపు భర్త విజయ్ దేవరకొండతో కలిసి 'రణబాలి' చిత్రంలో నటిస్తూనే, మరోవైపు లేడీ ఓరియెంటెడ్ మూవీ 'మైసా'లో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ సినిమాలో రష్మిక పూర్తిగా భిన్నమైన గిరిజన యువతిగా కనిపించబోతోంది. ఈ పాత్ర కోసం ఆమె ప్రత్యేకంగా శిక్షణ తీసుకోవడం విశేషం. దర్శకుడు రవీంద్ర పుల్లే



తెరకెక్కిస్తున్న ఈ చిత్రం యాక్షన్ ప్రధానంగా రూపొందుతోంది. సినిమాలోని పోరాట సన్నివేశాలను అత్యంత సహజంగా, ఉత్కంఠ రేకెత్తించే విధంగా రూపొందించేందుకు చిత్రబృందం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోంది. ఇంద కోసం విదేశాల్లో శిక్షణ పొందిన రష్మిక, యుద్ధ విద్యల్లో కూడా నైపుణ్యం సాధించింది.

ప్రస్తుతం కేరళలోని అడవుల్లో ఈ చిత్రానికి సంబంధించిన కీలక యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ప్రముఖ యాక్షన్ నిపుణుల ఆధ్వర్యంలో సుమారు 15 రోజుల పాటు ఈ భారీ షెడ్యూల్ కొనసాగనుంది. ఈ సినిమాలో రష్మిక రఫ్, ఇంటెన్స్ లుక్‌లో కనిపించబోతుందని సమాచారం. మొత్తంగా చూస్తే, ఇప్పటివరకు గ్లామర్, రొమాంటిక్ పాత్రలతో ఆకట్టుకున్న రష్మిక, 'మైసా' ద్వారా పూర్తి స్థాయి యాక్షన్ పాత్రలో మెప్పించేందుకు సిద్ధమవుతోంది. ఈ సినిమా షూటింగ్ అప్డేట్స్ ప్రేక్షకుల్లో భారీ అంచనాలను పెంచుతున్నాయి. ఇక భవిష్యత్తులో కూడా సమాచారం